


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 265 | శనివారం 03 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3







# రాయలసీమ దశ మార్చే ప్రణాళిక..

# లక్ష కోట్లతో 'రాయలసీమ రైజింగ్'..

2లో

- రాయలసీమను ప్రపంచ ఉద్యాన హబ్‌గా మార్చనున్న 'రాయలసీమ రైజింగ్'
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ హాజరు
- రాబోయే మూడేళ్లలో 10 జిల్లాల్లో ఉద్యాన పంటల విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన
- రిలయన్స్ సహకారంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన

రాయలసీమ రూపురేఖలను మార్చే బృహత్తర ప్రణాళికకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి ఉద్యాన పంటల కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే లక్ష్యంతో 'రాయలసీమ రైజింగ్' ప్రాజెక్టును నేటి (శుక్రవారం) ఉదయం 11 గంటలకు లాంఛనంగా ప్రారంభించనుంది. అన్నమయ్య జిల్లా బీకేపల్లి వద్ద జరగనున్న ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా



## పరిశుభ్రత సామాజిక బాధ్యత..

## స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర:

- నెలకు ఒక రోజైనా పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపు
- పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతే కాదు, అది సామాజిక బాధ్యత అని స్పష్టీకరణ
- చెత్తను సంపదగా మార్చే కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కృష్ణా, గోదావరి నదులు కలుషితమయ్యాయని విమర్శ
- రాష్ట్రంలో వర్షపాత లోటుకు పారిశుద్ధ్య లోపాలు కూడా ఓ కారణమని వ్యాఖ్య

2లో



పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

2లో



## నిర్మలా సీతారామన్ ప్రసంగానికి అంతరాయం..



- మదనపల్లెలో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" శంకుస్థాపన
- నిర్మలా సీతారామన్ ప్రసంగానికి అడ్డుతగిలిన యువత
- ఈలలు, నినాదాలతో గందరగోళం సృష్టించిన కొందరు యువకులు
- క్రమశిక్షణ తప్పారంటూ యువతపై వేదిక నుంచే చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- అంతరాయం మధ్యే సంయమనంతో తెలుగులో ప్రసంగించిన నిర్మలా సీతారామన్

2లో

ప్రభుత్వ కార్యక్రమాల్లో క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని, సభా మర్యాదను ప్రతి ఒక్కరూ పాటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మదనపల్లెలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగానికి కొందరు యువకులు అంతరాయం కలిగించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం

## నాటి యువగళం హామీ..

## నేడు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా సాకారం!



'యువగళం' పాదయాత్ర సందర్భంగా నారా లోకేశ్ రాయలసీమ రైతాంగానికి ఇచ్చిన కీలక హామీ కార్యరూపం దాల్చింది. రూ.1 లక్ష కోట్ల భారీ ప్రణాళికతో రాయలసీమతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా మార్చే 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' (జీహెచ్‌హెచ్)కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది

- 'యువగళం' పాదయాత్ర హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- రాయలసీమలో రూ. లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- మదనపల్లె వేదికగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన సర్కార్
- 'సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయి చేయూత

2లో

## గాంధీ బాటలో వికసిత భారత్..

### బాపూజీ ఆశయాలపై మోదీ కీలక సందేశం



- గాంధీజీకి ప్రధాని మోదీ నివాళులు
- బాపూజీ ఆశయాలు మెరుగైన సమాజ నిర్మాణానికి దిక్సూచి అని వ్యాఖ్య
- గాంధీ సిద్ధాంతాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్న మోదీ

2లో




# ఇంద్రకీలాద్రికి 'స్వచ్ఛ ఆంధ్ర' పురస్కారం

- పరిశుభ్రత.. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రమాణాలు
- రాష్ట్ర స్థాయి 'స్వచ్ఛ ఆంధ్ర అవార్డు2026'కు ఎంపిక
- స్వచ్ఛ ఆలయాలు, ఆధ్యాత్మిక సంస్థల విభాగంలో ఘనత
- ఏకన్వెన్షన్‌లో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పురస్కారం స్వీకరణ
- దేవస్థానం తరఫున అవార్డు అందుకున్న ఈవో వి.కె. శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ
- దసరా ఉత్సవాల్లోనూ పర్యావరణహితంగా సేవలు అందిస్తామన్న అధికారులు

2లో

ఇంద్రకీలాద్రి, ఆంధ్రప్రభ: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక 'స్వచ్ఛ ఆంధ్ర అవార్డు2026' దక్కింది. పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పురస్కారానికి దేవస్థానాన్ని ఎంపిక చేసింది. గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర ఇనిషియేటివ్స్ లో భాగంగా 'స్వచ్ఛ ఆలయాలు, ఆధ్యాత్మిక సంస్థలు' విభాగంలో ఈ పురస్కారాన్ని ప్రకటించింది. శుక్రవారం విజయవాడలోని ఏకన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో దేవస్థానం తరఫున కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ

## బీసీలకు చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారు: బొత్స

- 34 శాతం రిజర్వేషన్ల జీవో కేవలం రాజకీయ గిమ్మిక్కేనని బొత్స విమర్శ
- చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్
- సుప్రీంకోర్టుకు వెళ్తామనడం బీసీలను మళ్లీ మోసగించడమేనని ఆరోపణ

2లో



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు మరోసారి వెన్నుపోటు పొడిచారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు

## ప్రభుత్వానికి ఏపీ ఎన్జీవోల కృతజ్ఞతలు..

## 25 రోజుల్లోనే హామీల అమలుపై హర్షం



- ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి ఏపీ ఎన్జీవోల ధన్యవాదాలు
- 12వ పీఆర్సీ ఛైర్మన్‌గా మాజీ సీఎస్ దినేశ్ కుమార్ నియామకంపై హర్షం
- జీతాలతో పాటు రెండు డీఏల చెల్లింపు, ఆరోగ్య కార్డుల సమస్యకు పరిష్కారం

2లో

## విశాఖ తీరంలో విషాదం..

### అలల తాకిడికి ముగ్గురు విద్యార్థుల గల్లంతు



విశాఖ సముద్ర తీరంలో ఇవాళ (శుక్రవారం) తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. సముద్ర తీరానికి సరదాగా గడిపేందుకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు గల్లంతయ్యారు. గాంధీ జయంతి సెలవు రోజు కావడంతో మధురవాడ ఐటీ సెజ్ తీరానికి ఆరుగురు విద్యార్థులు చేరుకున్నారు. సముద్రంలో సరదాగా ఈత కొట్టేందుకు ముగ్గురు లోపలికి వెళ్లారు. అయితే, అలల తాకిడికి ఆ ముగ్గురూ గల్లంతయ్యారు. గల్లంతైన వారిని సూర్యప్రకాశ్, నితీశ్, ప్రశాంత్ (14)గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు, లైఫ్‌గార్డులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. ముగ్గురు విద్యార్థులు గల్లంతవడంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. పిల్లల ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

# నాటి యువగళం హామీ.. నేడు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా సాకారం!

మదనపల్లె వేదికగా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే కాక, ప్రపంచానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. **రూ. లక్ష కోట్లతో సమగ్ర ప్రణాళిక** గ్లోబల్ హార్టికల్చర్ హబ్ అభివృద్ధి కోసం రాబోయే మూడేళ్లలో ప్రభుత్వం రూ.40,352 కోట్లు ఖర్చు చేయనుంది. దీనికి అదనంగా, ప్రైవేట్ రంగం నుంచి మరో రూ.60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించారు. 'సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో విత్తనం వేసిన దగ్గర నుంచి పంటను ఎగుమతి చేసే వరకు ప్రతి దశలోనూ ఉద్యాన రైతులకు అండగా నిలవడమే ఈ హబ్ ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, డ్రిప్ ఇరిగేషన్, రహదారుల నిర్మాణం, కోల్డ్ స్టోరేజీలు, లాజిస్టిక్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ శాఖలతో సమీక్షలు జరపడంతో పాటు, కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చేలా ఒప్పించారు. **పాదయాత్రలో చూసి.. మిషన్ రాయలసీమగా మార్చి..** గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'యువగళం' పేరుతో చరిత్రాత్మక పాదయాత్ర చేపట్టారు. రాయలసీమలో 124 రోజుల పాటు 1,587 కిలోమీటర్లు నడిచి, 44 నియోజకవర్గాల్లో పర్యటించారు. ఆ సమయంలో లక్షలాది మంది రైతులను నేరుగా కలిసి వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. వారి ఇబ్బందులు చూసి చలించిపోయిన లోకేశ్.. 2023 జూన్ 7న కడపలో 'మిషన్ రాయలసీమ'ను ప్రకటించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని భరోసా ఇచ్చారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ, ఫుడ్ ప్రాసెసింగ్, పల్పింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి హామీలను ఆనాడు ఇచ్చారు.

**కరవు సీమ నుంచి ఫలాల సీమగా..** ఒకప్పుడు కరవుకు చిరునామాగా ఉన్న రాయలసీమ, ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా దేశంలోనే అగ్రగామి ఉద్యాన ప్రాంతంగా మారనుంది. మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, బొప్పాయి, స్వీట్ ఆరెంజ్ వంటి సంప్రదాయ పంటలతో పాటు ఖర్జూరం, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, ఆపిల్ బెర్రీస్ వంటి అధిక విలువ కలిగిన కొత్త రకం పంటల సాగుకు ప్రోత్సాహం లభించనుంది. ఈ బృహత్తర ప్రాజెక్టు రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడంతో పాటు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించనుంది.

# గాంధీ బాటలో వికసిత భారత్.. బాపూజీ ఆశయాలపై మోదీ కీలక సందేశం

జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీ భావనలతో కూడిన బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ మెరుగైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్ముడికి నివాళులర్పించిన మోదీ.. ఆయన సందేశాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధాని.. బాపూజీ శాశ్వత సందేశం మెరుగైన సమాజం, వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. గాంధీజీ జీవితం సత్యం, అహింస, కరుణ, సేవలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి కాలంలోనూ మానవాళికి ఆయన జీవితం మార్గం చూపుతుందని అన్నారు. వీడియో సందేశంలోనూ గాంధీజీ గొప్పతనాన్ని మోదీ వివరించారు. అక్టోబరు 2 ప్రాధాన్యం దేశంలోని ప్రతి చిన్నారికీ తెలుసని అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో గాంధీజీ ఇప్పటికీ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రభావం మానవాళిపై ఉన్నంతకాలం ఆ ఆశయాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. గాంధీజీ స్వదేశీ భావనకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని, ఖాదీ దానికి ప్రధాన చిహ్నమని ప్రధాని గుర్తుచేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వదేశీ వస్తువులను గర్వంగా వినియోగించాలని పిలుపునిచ్చారు.

**లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులు..** దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన్ను కూడా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. ఆయన నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజయ్‌ఘాట్ వద్ద శాస్త్రి సమాధికి నివాళులర్పించారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల్లో కొత్త స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. బయటకు ఎంతో నిరాడంబరంగా కనిపించినా.. సంకల్పంలో మాత్రం లాల్ బహదూర్ శాస్త్రి రాతిలా దృఢంగా ఉండేవారని మోదీ గుర్తుచేశారు. రైతులు, సైనికుల సహకారంతో దేశం విజయాలు సాధించేందుకు శాస్త్రి చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు.

# బీసీలకు చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారు: బొత్స

34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఈ జీవో న్యాయపరంగా నిలవదని తెలిసినా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. "రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఈ విషయం తెలిసి కూడా చంద్రబాబు బీసీలను మోసం చేసేందుకు ఈ జీవో ఇచ్చారు. ఇప్పుడు హైకోర్టు కొట్టేయడంతో సుప్రీంకోర్టుకు వెళతానని చెప్పడం బీసీలను మరోసారి మభ్యపెట్టడమే" అని బొత్స అన్నారు. ప్రభుత్వానికి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను వైసీపీ అడ్డుకుంటోందని టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని బొత్స మండిపడ్డారు. వెన్నుపోటు పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఇప్పటికైనా చంద్రబాబు మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపవద్దని హితవు పలికారు. బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు దక్కేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వానికి ఏపీ ఎన్జీవోల కృతజ్ఞతలు.. 25 రోజుల్లోనే హామీల అమలుపై హర్షం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఏపీ ఎన్జీవో సంఘం హర్షం వ్యక్తం చేసింది. కేవలం 25 రోజుల్లోనే కీలక హామీలను నెరవేరుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలతో కలిపి రెండు డీఏలను ప్రభుత్వం చెల్లించిందని గుర్తుచేశారు. 12వ పీఆర్సీ కమిటీ చైర్మన్‌గా మాజీ సీఎస్ దినేశ్ కుమార్‌ను నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలు చేయడం, పెన్షనర్లకు డిసెంబర్ 1 నుంచి అదనపు క్వాంటమ్ పెన్షన్ వర్తింపజేయడం సంతోషకరమని అన్నారు. ఆరోగ్య కార్డుల సమస్య పరిష్కారానికి నెలకు రూ.36 కోట్ల నుంచి రూ.40 కోట్లు నేరుగా ట్రస్ట్‌కు జమ అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విద్యాసాగర్ వివరించారు. ఆరోగ్య కార్డు నిధులు నేరుగా ట్రస్ట్‌కు వెళ్లేలా చర్యలు తీసుకోవడం గత పదేళ్లలో ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల డిమాండ్ల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు మెరుగైన, నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు.

## స్వచ్ఛ అవార్డు అందుకున్న ఉపకమిషనర్ & ఈఓ.



**బేతంచెర్ల అక్టోబర్ 02 ( నందిపత్రిక ).** ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు కు శుక్రవారంనాడు ఆంధ్ర ప్రదేశ్ న్యాయ మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా చేతుల మీదుగా స్వచ్ఛ అవార్డును అందు కున్నారు. అవార్డు గ్రహిత రామాంజనేయులు కు,శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, ధర్మ కర్తల మండలి సభ్యులు, దేవస్థాన పురోహితులు,ఆలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు

## గాంధీజీ చిత్రపటానికి ఎక్సైజ్ అధికారుల నివాళి



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 2** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని డోన్ ఎక్సైజ్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, ఆయన చూపిన అహింసా మార్గాన్ని స్మరించుకున్నారు. అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి గాంధీజీ ఆశయాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డోన్ ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా మేరా యోగ్ దాస్ కార్యక్రమం లో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు సిటీ నందిపత్రిక** సేవా మేరా యోగ్ దాసు" కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం కె. నాగలాపురం, జులకల్ గ్రామాల్లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంచేందుకు ప్రజలు, యువత, పార్టీ శ్రేణులు చురుకుగా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గూడూరు మండల కన్వీనర్ సురేష్, వెంకట్రాముడు, ,దామోదర్ రెడ్డి, లక్ష్మి కాంత రెడ్డి, గోవర్ధనరెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ బజారి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గారు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిటిస్తున్న మాస్టర్స్ మహిళా జూనియర్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలోని మాస్టర్స్ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రంగస్వామి నగర కార్యదర్శి సి.అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు దినమైన గాంధీ జయంతి రోజున కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. సెలవు రోజున విద్యార్థులను పరామర్శించేందుకు దూరప్రాంతల నుంచి వచ్చిన తల్లిదండ్రులను గంటల తరబడి నిరీక్షించేలా చేసి, సాయంత్రం రావాలంటూ హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ముఖ్యంగా మహిళా వర్గాల పట్ల, తల్లిదండ్రుల పట్ల వార్డెన్ దుర్భాషలాడుతూ ఇష్టారాజ్యంగా ప్రవర్తించడం తీవ్ర విచారకరమని, సిగ్గుచేటని పేర్కొన్నారు. చదువు పేరిట లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం కనీస మర్యాద లేకుండా ప్రవర్తిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకపోయినా హాస్టల్ నిర్వహిస్తున్నారని, కనీసం గ్రౌండ్ సౌకర్యం కూడా లేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మాస్టర్స్ మహిళా జూనియర్ కళాశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఎస్. అభిషేక్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రాంతాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్ మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

### కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు సిటీ నందిపత్రిక** రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన పంటల సాగుతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, ఫ్రూట్ బౌల్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌రాయలసీమ రైజింగ్‌లో భాగంగా ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమ ప్రాంతంలో రూ.1 లక్ష కోట్ల ప్రణాళికతో చేపట్టనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (జి హెచ్ హెచ్ )కు మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు... ఈ కార్యక్రమాన్ని కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో వర్చువల్ గా ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కర్నూలు ఎం.పీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాయలసీమలో ఉద్యాన రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఎగుమతుల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు... తక్కువ వర్షపాతం, సాగునీటి వనరుల కొరత వంటి సమస్యలున్న రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు..కర్నూలు పశ్చిమ ప్రాంతంలో సాగునీటి సమస్యకు పరిష్కారం చూపడంలో వేదవతి ప్రాజెక్టు కీలకమైనదన్నారు... గతంలో రూ.1,900 కోట్ల అంచనాతో ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతులు లభించినప్పటికీ పనులు ముందుకు సాగలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టును దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వేదవతి ప్రాజెక్టు పూర్తయితే కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. హగరి నదిపై ఆధారపడే వేదవతి ప్రాజెక్టుకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటి లభ్యత ఉండేలా హెచ్ ఎన్ యస్ యస్ నుంచి లింక్ కెనాల్ ఏర్పాటు చేయడం, అవసరమైతే కృష్ణా బ్యాక్‌వాటర్‌ను వినియోగించే అవకాశాలను పరిశీలించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. రాయలసీమలో పండే అరటి, పండ్లు, కూరగాయలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దేశంలోని ప్రధాన మార్కెట్లకు తరలించేందుకు మెరుగైన రవాణా, మార్కెటింగ్ సదుపాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతపురం ప్రాంతం నుంచి అరటి ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైలు సదుపాయం కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే చర్యల్లో భాగంగా ఆంధ్రాభవన్ సమీపంలో రైస్ స్టాల్ ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.

## రాయలసీమ దశ మార్చే ప్రణాళిక.. లక్ష కోట్లతో 'రాయలసీమ రైజింగ్'.. నేడే ప్రారంభం

హాజరుకానున్నారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం రూ. లక్ష కోట్ల అభివృద్ధి ప్రణాళికను ఆవిష్కరించారు. ఇందులో పూర్వోదయ పథకం కింద ప్రభుత్వ వాటాగా రూ.40,352 కోట్లు ఖర్చు చేయనుండగా, ప్రైవేట్ రంగం నుంచి మరో రూ.60,000 కోట్ల పెట్టుబడులను సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ ప్రణాళికను 2026 నుంచి 2029 మధ్య మూడు దశల్లో మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లలో అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమను 'ప్రపంచ ఫలభాండాగారం' (ఫ్రూట్ బౌల్ ఆఫ్ ది వరల్డ్)గా మార్చాలన్నది ప్రభుత్వ ధ్యేయం. ఈ ప్రణాళికలో భాగంగా పలు కీలక లక్ష్యాలను నిర్దేశించారు. 2029 నాటికి ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని ప్రస్తుతమున్న 6 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు పెంచనున్నారు. దీని ద్వారా సుమారు 9.6 లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రూ.4,562 కోట్లతో 5,721 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు, రూ.20,884 కోట్లతో నీటిపారుదల ప్రాజెక్టులు చేపట్టనున్నారు. దీనివల్ల 9 లక్షల ఎకరాలకు కొత్తగా ఆయకట్టు, 4.3 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ జరగనుంది. ఉద్యానవన రంగానికి ప్రత్యేకంగా రూ.14,906 కోట్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ)కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వ్యవసాయ రంగంలో వ్యవస్థాపకత, ఆవిష్కరణలు, వాణిజ్యాన్ని ప్రోత్సహించే అంతర్జాతీయ కేంద్రంగా ఈ సంస్థ పనిచేయనుంది.

# పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర:

స్వచ్ఛాంధ్ర సాధనలో ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ నెలకు ఒక్క రోజైనా తమ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో జరిగిన "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి స్వచ్ఛాంధ్ర కార్యక్రమమేనని అన్నారు. కేవలం రోడ్లు శుభ్రంగా ఉంటే సరిపోదని, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం చెత్తను ఒక సమస్యగా కాకుండా, సంపదగా చూస్తోందని, చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో పరిశుభ్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చంద్రబాబు విమర్శించారు. వారి వైఖరి కారణంగానే కృష్ణా, గోదావరి నదులతో పాటు కాలువల్లోకి మురుగునీరు చేరి తీవ్రంగా కలుషితమయ్యాయని ఆరోపించారు. పర్యావరణంపై పడిన ఈ ప్రభావం వాతావరణ మార్పులకు కూడా దోహదపడిందని, ప్రస్తుతం రాష్ట్రం 53 శాతం వర్షపాత లోటును ఎదుర్కోవడానికి పారిశుద్ధ్య లోపాలు కూడా ఒక కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు స్వచ్ఛాంధ్రలో భాగస్వామి అయినప్పుడే స్వర్ణాంధ్ర లక్ష్యాలు నెరవేరతాయని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పాటించిన గ్రామాలు, పట్టణాలు, వివిధ సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరాం తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

### రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ

### మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు

### రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్

రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిర్మలా సీతారామన్ ప్రసంగానికి అంతరాయం..

చేశారు. వారి తీరుపై వేదిక నుంచే మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే.. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలుగులో ప్రసంగిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సభకు హాజరైన వారిలో కొందరు యువకులు ఈలలు వేస్తూ, కేకలు పెడుతూ నినాదాలతో గందరగోళం సృష్టించారు. ఆమె ప్రసంగానికి పదేపదే అడ్డుతగలడంతో వేదికపై ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు కలుగజేసుకున్నారు. వెంటనే తన చైర్ నుంచి లేచి వెళ్లి మైక్ అందుకున్న చంద్రబాబు, యువకుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "కేంద్ర మంత్రి ప్రసంగిస్తున్నప్పుడు ఇలా క్రమశిక్షణ లేకుండా ప్రవర్తించడం సరికాదు. ఇది మంచి పద్ధతి కాదు. సభకు ఒక గౌరవం ఉంటుంది, దానిని కాపాడాలి" అంటూ గట్టిగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఆగ్రహంతో ఒక్కసారిగా సభలో నిశ్శబ్దం అలుముకుంది. అయితే, ఈ గందరగోళం మధ్య కూడా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంయమనం కోల్పోలేదు. ఆమె తన ప్రసంగాన్ని తెలుగులోనే కొనసాగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రికి 'స్వచ్ఛ ఆంధ్ర' పురస్కారం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

**ఐదు అంశాల్లో ఉత్తమ పనితీరు..** దేవస్థానాన్ని అవార్డుకు ఎంపిక చేయడంలో పలు కీలక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రతకు 30 శాతం, వ్యర్థాల విభజన, సేకరణకు 25 శాతం, స్వచ్ఛమైన, నిరంతరం పనిచేసే మరుగుదొడ్ల నిర్వహణకు 20 శాతం, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యానికి 15 శాతం, ప్లాస్టిక్ రహిత విధానాలు, భక్తుల్లో అవగాహన కల్పించడానికి 10 శాతం చొప్పున ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కీలక పనితీరు సూచికల్లో (కేపీఐలు) ఇంద్రకీలాద్రి దేవస్థానం అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు దేవాదాయశాఖ పరిధిలో రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని సొంతం చేసుకుంది.

**అమ్మవారి అనుగ్రహంతోనే..** ఈ సందర్భంగా ఈవో వి.కె. శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఇంద్రకీలాద్రిపై పారిశుద్ధ్య నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు అందిస్తున్న మార్గదర్శకత్వంతోపాటు దేవస్థాన పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది నిరంతరం చేస్తున్న కృషికి లభించిన గుర్తింపుగా ఈ అవార్డును భావిస్తున్నామని తెలిపారు. ఈ ఘనత అంతా అమ్మవారి అనుగ్రహమేనని పేర్కొన్నారు. రానున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లోనూ పర్యావరణహిత చర్యలకు, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని వారు తెలిపారు.

# గాంధీజీ చూపిన శాంతి, అహింసా మార్గాలు ఆచరణీయం





**రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఘనంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు**

**గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 02 ( నంది పత్రిక )** జాతిపిత మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం అందించిన సేవలు, చూపిన సత్యం, శాంతి, అహింసా మార్గాలు నేటికీ సదా ఆచరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాల పరిరక్షణకు యువత బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రత, సమానత్వం వంటి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఆర్డీవో విశ్వనాథ్ , మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంఈఈ నాగభూషణం రెడ్డి, అడ్వకేట్ రామచంద్రరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, మాజీ కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , కృపాకర్, పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, కామిని మల్లికార్జున, తాటికొండ బుగ్గ రాముడు, జాకీర్, బోయ రామకృష్ణ, మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, పసుపులేటి నారాయణ, అక్బర్, విజయ గౌరీ, పద్మ, నాజీరా మరియు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని గాంధీజీకి నివాళు లర్పించారు.

# టేకురుపేటలో ఘనంగా గ్రామసభ.. స్వచ్ఛతా హీ సేవ, జి రాంజి కార్యక్రమాలు



**పోరుమామిళ్ల అక్టోబర్ 2 (నంది పత్రిక):** పోరుమామిళ్ల మండలం టేకురుపేట గాంధీ జయంతిని పురస్కరించుకుని పోరుమామిళ్ల మండలం టేకురుపేట గ్రామంలో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాలతో పాటు జీ రాంజీ కార్యక్రమాలను గ్రామసభలో నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల ఉద్దేశం ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఒక్కరిలో బాధ్యతాభావాన్ని పెంపొందించడమేనని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ బాలయ్య మాట్లాడుతూ.. జీ రాంజీ కార్యక్రమాల ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్, డిజిటల్ అసిస్టెంట్ నాయబి మేడం సరే, సర్వేయర్ సుజన్ కుమార్, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ బాలయ్య, ముస్లిం మైనార్టీ చైర్మన్ పీర్ల మహమ్మద్ గౌస్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపల్ ఎన్నికలకు చైర్మెన్,కౌన్సిల్ అభ్యర్థులు కరువు.





**కోట్లు,లక్షల ఖర్చుకు వెనకంజ వేస్తున్న అభ్యర్థులు.**

**కౌన్సిలర్ అభ్యర్థికి 40 లక్షలు ఖర్చు చేసినా కష్టమే.**

**50 లక్షలు ఖర్చు చేసినా గెలుపు కష్టమే అంటున్న మాజీలు.**

**రాజకీయ పార్టీలకు దిక్కుతోచని పరిస్థితి.**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 2 ( నంది పత్రిక )** రాష్ట్రంలో జరగనున్న కార్పొరేషన్,మున్సిపల్ చైర్మెన్ ఎన్నికలు ఖరీదుగా మారిపోయాయి.కోట్లు కుమ్మరిస్తే కానీ గెలుపు సాధిస్తామా అనే నమ్మకం లేకుండా పోయింది. అధికార,ప్రతిపక్ష ,స్వతంత్ర అభ్యర్థులు సైతం పీఠం దక్కించుకోవడానికి కొందరు వెనుకాడటం లేదు.రాష్ట్ర వ్యాప్తంగా 123 ప్రాంతాల్లో కార్పొరేషన్,చైర్మెన్ ఎన్నికలు జరగనున్నాయి.గతంలో జరిగిన ఎన్నికలు ఒక ఎత్తు,ప్రస్తుతం జరిగే ఎన్నికలు డబ్బు ఎన్నికలుగా మారిపోయాయి. అధికారమే అజెండా గా పార్టీలు మారిపోగా,డబ్బే ప్రధానమని ఓటర్లు భారీ అంచనాలు పెట్టుకున్నారు. స్వతంత్రం వచ్చినప్పటినుంచి జరుగుతున్న ఎన్నికల్లో కార్పొరేషన్,మున్సిపల్ చైర్మెన్ ఎన్నికల్లో ఆయా ప్రాంతాల్లో ఉన్న కౌన్సిలర్ గెలిచిన వారు ఆ పార్టీ సంఖ్యను బట్టి చైర్మెన్ అభ్యర్థిని నీ ఎన్నుకునే వారు.అప్పటి ఎన్నికల్లో చైర్మెన్ కు భారం ఉండేది కాదు.ప్రభుత్వం ఇటీవల కార్పొరేషన్,చైర్మెన్ లను ఓటర్లు డైరెక్ట్ గా ఎన్నుకునే విధానం తీసుకొచ్చారు.డైరెక్ట్ ఎన్నుకునే విధానం రావడంతో అన్ని పార్టీల్లో వణుకు మొదలైంది.ఎన్నికల్లో అభ్యర్థులను చూసి ఉచితంగా ఓటు వేసే కాలం పోయింది.మీకు ఓటు వేస్తాం,మాకు ఎంత ఇస్తారు అనే విషయం తెలిసిందే.గత ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలం కావడంతో ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 70 నుంచి 80 ప్రాంతాల్లో వైసిపి జెండా ఎగురవేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి శ్రేణులకు గట్టిగా చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోక పోతే 2029 ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు ఇచ్చే ప్రసక్తి లేదని కరాకండిగా జగనన్న చెప్పిన విషయం తెలిసిందే.గతంలో 2019 వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన మంచిని విస్తృత ప్రచారం చేయాలని నేతలకు సూచించారు.అభివృద్ధి ప్రజల్లోకి చొచ్చుకొని పోతే విజయం తధ్యమని గుర్తించాలని చెప్పిన విషయం తెలిసిందే.ఇటు టీడీపీ అధికారంలో వచ్చిన తర్వాత జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా అభ్యర్థులు ఖర్చుకు వెనకంజ వేస్తున్నట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే తాజా పరిస్థితులు ఎలా ఉన్నాయంటే ప్రధానంగా రిజర్వేషన్లో చైర్మెన్ అభ్యర్థి ఓసీ నా,బీసీ నా,ఎస్సీ నా అనేది తెలియాల్సి ఉంది.మరో వైపు నోటిఫికేషన్ వస్తే ప్రచారం చేసుకోవడానికి ఎన్ని రోజులు సమయం ఉంటుందనే ఆలోచనలు ఒకవైపు ఉన్నాయి.రాజకీయ మేధావులు సైతం ఎన్నికల ఖర్చు బేరీజు వేసుకున్నారు.నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో ప్రస్తుత ఓటు దాదాపు 2 లక్షల ఓటర్లు ఉన్నారు.నంద్యాల మున్సిపాలిటీలో గతంలో 42 వార్డు లు ఉండేవి.ప్రస్తుతం వాదులు పెంచడంతో 52 వార్డులు చేశారు.ఓటర్ల వారీగా ఒకొక్క వార్డులో దాదాపు 4 వేల నుంచి 4200 ఓటర్లు ఉన్నారు.ఎన్నికల్లో దాదాపు 70 నుంచి 75 శాతం ఓట్లు పోల్ అవుతాయని భావిస్తున్నారు.పట్టణంలోని అన్ని వార్డుల్లో అభ్యర్థులు ఈ లెక్క ప్రకారం ఒకొక్క వార్డ్ లో ఓటర్లకు వెయ్యి రూపాయలు పంపిణీ చేసినా దాదాపు 35 లక్షలు పంచడానికి సరిపోతుంది. సీటు,నామినేషన్,ప్రచార ఖర్చులు,తాయిలాలు, ప్రచారాలకు సైతం మరో 10 లక్షలు ఖర్చు అయ్యేట్టు కనిపిస్తుందని రాజకీయ మేధావులు లెక్కలు వేస్తున్నారు.ప్రతి సారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ అభ్యర్థి,పార్టీ ఎంతో కొంత ఇవ్వడం తో అభ్యర్థికి కాసింత వేషాలు బాటు ఉండేది.చైర్మెన్ డైరెక్ట్ ఎన్నికలు కావడంతో అంచనాలు తలక్రిందులుగా మారిపోయాయి.అంచనాలు భారీగా పెరిగిపోవడంతో లక్షా 50 వేల ఓట్లకు డబ్బులు వెయ్యి రూపాయలు పంపిణీ చేసినా దాదాపు 15 కోట్లు ఒక్క పంపిణీకి ఖర్చు అవుతుంది.పై ఖర్చులు మరో 5 కోట్లు వస్తాయని ఊహిస్తున్నారు.మున్సిపల్ ఎన్నికలో పోటీ చేసే చైర్మెన్,కౌన్సిలర్ అభ్యర్థులు అందరూ కలిసి పంచె డబ్బులు,ఖర్చులు చూస్తే 20 కోట్లు తక్కువ కాదని తెలుస్తోంది.కోట్లు ఖర్చుచేసినా గెలుస్తామా,గెలిచినా అంత డబ్బు తిరిగి వస్తుందా,ఉన్నది పార్టీల నాయకుల కోసం పోగొట్టుకుంటే పలకరించే దిక్కు కూడా ఉండదని కొందరు వెనుకంజ వేస్తున్నారు.మరో వైపు రెండు పార్టీల్లో చైర్మెన్ అభ్యర్థి పోటీకి కనీసం ఒక్క రంటే ఒక్కరు బలమైన నాయకుడు పేరు వినిపించడం లేదు.రిజర్వేషన్ లలో పోటీకి నిలబడే వారు అంత డబ్బు ఖర్చు పెట్టుకోగలరా అనే ప్రశ్న పార్టీ నాయకుల మదిలో తలెత్తుతున్న ప్రశ్న.గతంలో ఎన్నికలు వస్తే నేను పోటీ చేస్తాను,నేను పోటీ చేస్తాను అని ముందుకు వచ్చేవారు,ప్రస్తుతం కోట్లు,లక్షలు ఖర్చు అవుతుండడంతో ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన సైతం విరమించుకున్నారు.వాస్తవ పరిస్థితులు చూస్తే వైసిపి లో సమస్య లేదని తెలుస్తోంది.టీడీపీ లోనే లుకలుకలు ఉండడంతో అభ్యర్థులు ఆలోచనలో పడ్డారు.అన్నిటికీ సిద్ధం అతి పోటీలో నిలబడాలి అనుకున్న వారికి పార్టీ కనీసం ఒకొక్క అభ్యర్థికి 10 లక్షలు ఇస్తే కానీ మొగ్గుచూపే పరిస్థితి కనిపించడం లేదు.ప్రార్థన సమస్య ఎక్కడ వస్తుందంటే అన్ని పార్టీల్లో సరైన నాయకులు భూతద్దంలో చూసిన కనిపించడంలేదు..

నంద్యాలలో రెండు పార్టీల్లో ఓసీ,బీసీ,ఎస్సీ సామాజిక వర్గాల్లో బలమైన నాయకుల పేర్లు రెండు కూడా చెప్పుకోలేని దుస్థితి కనిపిస్తుంది.ప్రజల్లో పేరు,ఖరీదైన నాయకులు ఒక్కరు కూడా కనిపించడం లేదు.మరో వైపు చైర్మెన్ రేసులో ఉంటామని ప్రతిఒక్కరు సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లో కనిపిస్తున్నారు కానీ కోట్ల డబ్బులు ఉన్నాయా,ప్రజా అభిమానం ఉందా అనే ఆలోచన లేకుండా బడిలో మేము ఉన్నాము అని బహిర్గతం చేసుకోవడం చూస్తే ఓటర్లు నవ్వుకుంటున్నారు.రాజకీయాలు అంటే అంత చులకనగా మారిపోయాయా అనే స్థితికి చేరుకున్నాయి.ఎన్నికలు జరగడం ఒక ఎత్తు అయితే బరిలో నిలబడే అభ్యర్థులు ఎవరా అన్నది ఒక ఎత్తుగా మారింది.ఖరీదైన చైర్మెన్,ఖరీదైన కౌన్సిలర్ ను చూడాలని నంద్యాల ఓటర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో నిలబడే వారికి మరో బోనస్ దసరా పండుగ యినామ్ రూపంలో మరింత ఖర్చు కానున్నది.మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో నిలబడే ప్రతి అభ్యర్థికి బెస్టాఫ్ లక్

# నంద్యాలలో ఘనంగా మహాత్మా గాంధీ జజయంతి వేడుకలు...

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష నివాళులు...**



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 2 ( నంది పత్రిక )** మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, ఆయన ఆశయాలను అనుసరించడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు గాంధీజీ అహింసను ప్రధాన ఆయుధంగా మలచుకుని సాగించిన పోరాటం ప్రపంచానికే ఆదర్శనమన్నారు. నాటి త్యాగధనుల జీవితాలను, వారి సేవాభావాలను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి రాజకీయ నాయకులు కేవలం పదవుల కోసం కాకుండా, దేశాభివృద్ధి కోసం పాటుపడిన నాటి నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ఈసీ మెంబర్ దేశం సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, మాజీ కౌన్సిలర్లు మునయ్య, అమృతరాజ్, జాకీర్, ఆరిఫ్ నాయక్, కలాం మరియు వైఎస్సార్సీపీ నాయకులు గన్నీ కరీం, జలీల్, గోపాల్ రెడ్డి, కాల్వ నాగరాజు, టీవీ రమణ, ఆంజనేయులు, నెరవాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**ప్రతి ఒక్కరు గాంధీ అడుగు జాడల్లో నడవాలి**



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోనిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారుఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు గారి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కొంకా ఉమాపతి నాయుడు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహాత్మా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,, క్లస్టర్లు, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, వివిధ కమిటీలో ఉన్న నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షలతో 'శిల్పా' సేవలను ఆపలేరు

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...**

**మహిళా బ్యాంక్ ఆధ్వర్యంలో 168 మంది లబ్ధిదారులకు 33.36 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ**

**ఎన్నికల గెలుపోటములతో సంబంధం లేకుండా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి**

**రాజకీయ కుట్రలను ప్రజలే గమనించాలి**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 2 ( నంది పత్రిక )** రాజకీయ కక్ష సాధింపులతో శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో నంద్యాల ప్రజలకు దశాబ్దాలుగా అందిస్తున్న ప్రజాసేవను ఎవ్వరూ ఆపలేరని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక శిల్పా సేవా సమితి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 168 మంది మహిళా లబ్ధిదారులకు 33లక్షల,36 వేల రూపాయల విలువైన రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ... గత 16 సంవత్సరాలుగా నంద్యాలలోని పేదింటి మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం శిల్పా మహిళా సహకార బ్యాంక్ ద్వారా అతి తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, స్వయం సమృద్ధి సాధించడమే తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రాజకీయంలో గెలుపోటములు సహజమని, కుట్రలు, ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయకుండా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నందుకు గర్విస్తున్నామని అన్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే టెక్కె మార్కెట్ యార్డ్‌లో తాము క్రమం తప్పకుండా అద్దె చెల్లిస్తున్న షాపులను కూడా ఖాళీ చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పేదలకు నిత్యావసర సరుకులను 10 శాతం తక్కువ ధరకు అందించాలనే సదుద్దేశంతో, నిబంధనల ప్రకారం నెలకు ఒక్కో దుకాణానికి 3వేలు అద్దె చెల్లిస్తూ సేవలు అందిస్తుంటే నిరంకుశంగా బయటకు నెట్టేశారన్నారు. కానీ, నీతులు చెప్పే పెద్దమనుషులు కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని రెండెకరాల స్థలాన్ని టీడీపీ పార్టీ కార్యాలయం కోసం సంవత్సరానికి కేవలం వెయ్యి రూపాయలకు లీజు చొప్పున 100 సంవత్సరాలకు తీసుకోవడం ఏ రకమైన న్యాయమో ప్రజలే ఆలోచించాలి" అని ప్రశ్నించారు. సేవా కార్యక్రమాలను మూసివేయించాలని ఎంత ఒత్తిడి తెచ్చినా, తమ నిర్ణయం ప్రకారం భవిష్యత్తులోనూ ప్రజాసేవను కొనసాగించి తీరతామని స్పష్టం చేశారు. బ్యాంక్ ద్వారా రుణాలు పొందిన ప్రతి అక్కచెల్లెమ్మలు ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు., ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, బ్యాంక్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు సిటీ నందిపత్రిక** జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు..కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ శాంతి, అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యన్ని అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు...ఇక స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ రెండు సార్లు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించి స్వాతంత్ర్య ఉద్యమంలో జిల్లా ప్రజలు పాల్గొనేలా చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## డోన్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

## గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కోట్ల నివాళులు



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 2** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి మార్గాలను అనుసరిస్తూ దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## బండి ఆత్మకూరు మండలంలో ఘనంగా బాపూజీ జన్మదిన వేడుకలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 2:** బండి ఆత్మకూరు మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశం కోసం బాపూజీ చేసిన పోరాటాలను కృషిని కొనియాడారు. మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు కడమల కాల్వ, వెంగల్ రెడ్డి పేట ఏ కోడూరు, పార్నపల్లి, బండి ఆత్మకూరు లింగాపురం జిసి పాలెం , పెద్దదేవలాపురం పరమటూరు, నారాయణపురం తదితర గ్రామాలలో ని సచివాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గురించి తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన దసరా ధమాకా కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించారు. గ్రామాలలో డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు నిర్మించేందుకుగాను తీర్మానాలు చేసుకున్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామ సభలలో చర్చించారు. దసరా పండుగ వస్తున్న సందర్భంగా గ్రామాలలో వీధిలైట్లు నిర్మించాలని కూడా తీర్మానం చేసుకున్నారు. గ్రామాలలో ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు వెంటనే సంబంధిత స్పెషలాఫీసర్ల దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని గ్రామ సభలలో స్పెషలాఫీసర్లు ప్రజలకు తెలిపారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా ముందుకు సాగాలి

### గాంధీకి ఘన నివాళులు అర్పించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి - వైసిపి పట్టణ అధ్యక్షుడు దేవా



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి గాంధీ పార్క్ వరకు ర్యాలీగా వెళ్లి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు లేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి ఆదోని పార్టీ పట్టణ అధ్యక్షులు బి దేవా మాట్లాడుతూ భారతదేశం కోసం మహాత్మా గాంధీ త్యాగం భారతీయులందరు కూడా మరువకూడదని ఈరోజు మనం సమాజంలో గౌరవంగా తిరుగుతున్నామంటే మహాత్మా గాంధీ తో పాటు అనేకమంది ఈ దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహానుభావులు త్యాగఫలమే అని మరి అటువంటి మహానుభావులను మనము మరవకూడదు గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని ఈ సమాజానికి అందించిన రోజే ఈ దేశానికి స్వతంత్రం వచ్చిన రోజుగా మనం భావించాలి ఎందుకంటే ఈరోజు చూస్తున్నాం ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలు అక్రమాలు దౌర్జన్యాలు హత్యలు దోపిడీలు మరి గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని మన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకురావడం జరిగింది సచివాల వ్యవస్థ ఏర్పాటు చేసి పేదలందరికీ కూడా సంక్షేమ పథకాలు అందించిన మహా నేత మా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని అన్నారు కావున గాంధీ మహాత్మా కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని మల్ల రావాలంటే 2029 లో మల్లి జగన్మోహన్ రెడ్డి గారి ముఖ్యమంత్రి అయితే కానీ స్వాతంత్రమనే ఫలాలు అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవదాస్ షోర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాస్ బాబా ఫక్రుద్దీన్ రంగస్వామి మనీ ఇర్ఫాన్ భాష ఫయాజ్ అహ్మద్ ఏసోబు ఈరన్న గంగాధర్ షేక్షావలి మనీ వీరేష్ వెంకటేష్ చిరంజీవి నాగరాజ్ రాఘవేంద్ర రామకృష్ణ దుర్గప్ప శ్రీను వెంకటేశు బాసు భాయ్ వెంకీ నాగరాజు ఖాజా జయరాం

## గాంధీజీ జీవితం స్ఫూర్తిదాయకం...

### తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

### అహింసతో అఖండ భారతావనికి స్వాతంత్రం

### శాంతి,అహింస, సత్యం మార్గంలో నడవడమే మహాత్మా గాంధీకి నివాళి



**జూపాడు బంగ్లా అక్టోబర్ 2 (నంది పత్రిక)** గాందేయ మార్గం అందరికీ ఆదర్శం అను సరణినీయమని గాంధీజీ సూచించిన శాంతి అహింసా సత్యం మార్గము ముందుకు సాగడమే ఆయనకు మనము అర్పించే నివాళి అవుతుందని తాహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ పేర్కొన్నారు. అహింసే ఆయుధంగా బ్రిటిషర్ల పై పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని ఆయన చూపిన పోరాట మార్గం ప్రపంచానికే ఆదర్శంని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మ గాంధీ 157 జయంతి సందర్భంగా గురువారం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ తెల్లదొరల కబంధ హస్తాల నుంచి దేశ ప్రజలకు విముక్తి కలిగించిన గొప్ప వ్యక్తి అని ఆయన ఆంగ్లేయులపై చేసిన ఎన్నో పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్య భారతమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్య తేవడం గాంధీజీ జీవితం నుంచి మనం నేర్చుకోవాలి అన్నారు. దేశాన్నిశీతటినీ ఏకదాటిపైకి తేచ్చి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టడంలో గాంధీజీ కీలకపాత్ర పోషించారన్నారు. దేశంపై చెరగని ముద్ర వేసి జాతిపిత అయ్యారన్నారు. ఉద్యమంలో గాంధీజీ చేపట్టిన శాంతి సత్యాగ్రహం వంటి ఆయుధాల ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు . గాంధీ మార్గం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఆయన జయంతి వేడుకలు ప్రతి భారతీయుడు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో ఉద్యానరంగానికి సరికొత్త శకం





### గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌తో రైతులకు మరిన్ని అవకాశాలు

### డోన్‌లో కార్యక్రమాన్ని రైతులు, అధికారులతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 2** రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానరంగంలో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కీలక ముందడుగుగా నిలుస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. డోన్ మండలంలోని యు.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన 'రాయలసీమ రైజింగ్‌గ్లోబల్ హార్టికల్చర్ హబ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మదనపల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యు.కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమలో ఉద్యాన పంటల సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యానరంగాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేయడం ద్వారా రైతులకు మెరుగైన దిగుబడులు, ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా ఉద్యాన పంటల సాగులో ఆధునిక సాంకేతికత, పరిశోధన, శిక్షణకు ప్రాధాన్యం లభించడంతో పాటు పంటల ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్, ఎగుమతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా వ్యవసాయ, ఉద్యానరంగాల్లో ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా యువత వ్యవసాయాన్ని సంప్రదాయ సాగుగా కాకుండా ఆధునిక సాంకేతికతతో కూడిన వృత్తిగా స్వీకరించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడ తాయని తెలిపారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా పంటల విలువను పెంచే విధానాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, కోల్డ్ స్టోరేజీ, మార్కెట్ అనుసంధానం, ప్యాకేజింగ్, ఎగుమతుల వంటి రంగాలను అభివృద్ధి చేస్తే రైతులకు పంటల ద్వారా మరింత ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని చెప్పారు.రాయలసీమలోని వాతావరణ పరిస్థితులు, భూసారానికి అనుగుణంగా ఉద్యాన పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఉద్యానరంగ అభివృద్ధితో రైతులతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు.డోన్ నియోజకవర్గంలో ఉద్యానరంగానికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆధునిక సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రైతు సంక్షేమం, ఆధునిక వ్యవసాయం, ఉద్యానరంగ అభివృద్ధి, రాయలసీమ సమగ్ర ప్రగతిని లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలతో రాయలసీమలో ఉద్యానరంగానికి కొత్త దిశ ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## సేవ మేర -యోగ్ దాన్ కార్యక్రమం లో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



**కర్నూలు సిటీ నందిపత్రిక** కల్లూరు అర్బన్ 29 వ వార్డ్ వి వి యస్ ఫంక్షన్ హాల్ నందు "సేవ మేర-యోగ్ దాన్" కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటిన పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ,నగర మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ మొక్కలు పెంచటం ద్వారా మనకు గాలి వస్తుంది మొక్కలు లేకుంటే మానవ మనుగడకే ఇబ్బంది కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడప ఆర్డీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు..!

**కడప, బ్యూరో చీఫ్ అక్టోబరు 2 నంది పత్రిక** శుక్రవారం కడప ఆర్డీవో కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో మురళీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆర్డీవో మురళీ సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా రాయలసీమ

### ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యం (పి పి పి )ద్వారా

### హార్టికల్చర్ హబ్ ప్రభుత్వం 40% ప్రైవేట్60%

### ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూలు సిటీ నంది పత్రిక** ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) ద్వారా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కు శ్రీకారం రూ.లక్ష కోట్లు. ఇందులో కేంద్రం పూర్వోదయ పథకం కింద రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడుల ద్వారా రూ.60 వేల కోట్లు సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా మదనపల్లెలో లక్ష్యం: రాయలసీమను దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా గా మార్చడం మంత్రి సవిత పెనుకొండలో చెప్పినట్లుగా: 201 క్లస్టర్లలో 10 జిల్లాల పరిధిలో వినూత్న పంటల సాగు. దీనివల్ల 14.41 లక్షల హెక్టార్లకు ఉద్యానవన విస్తీర్ణం పెరుగుతుంది. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి కోసం మైక్రో ఇరిగేషన్ కు పెద్దపీట. c రూ.26 వేల కోట్లతో 52 సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, రోడ్లు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా పంట వృథా అరికట్టి రైతులకు లాభం చేకూర్చడం. సెప్టెంబర్ 30న పులివెందులలో ఈ హబ్ కు మద్దతుగా 300 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ కూడా నిర్వహించారు ఈ రెండున్నర సంవత్సరాలలో రాయలసీమ దేశంలో అతి పెద్ద వ్యవసాయ క్షేత్రంగా ఆవిర్భవించనుంది.ఈ ప్రాజెక్టును రాయలసీమ రూపురేఖలు మార్చే చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. రాయలసీమకు సాగు మరియు త్రాగునీరు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి సవితమ్మ కి ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాలి

### సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 2**ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ప్రజాస్వామ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సీపీఎం డోన్ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం డోన్ పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద గాంధీ విగ్రహం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కీ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం పనితీరుపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా పారదర్శక చర్యలు చేపట్టాలని కోరారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఆయనపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిటీని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థను పరిరక్షించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మదనగోపాల్, షాబాన, సూర్య పద్మావతి, మాధవి, వరలక్ష్మి, బీబీ, డేవిడ్, నరసింహులు, కిశోర్‌కుమార్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 02 . (నంది పత్రిక ):**నంద్యాల మండలం నూనెపల్లె అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన సమతుల ఆహారం, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాణి తల్లులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి





**పొద్దుటూరు బ్యూరో చీఫ్, అక్టోబర్ 2 నంది పత్రిక** జలజీవన్ మిషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5వ తేదీన పొద్దుటూరుకు రానున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం పరిశీలించారు. శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాలతో కలిసి పొద్దుటూరులోని అమృత్ నగర్, మున్సిపల్ లేఅవుట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, సభా వేదిక, ఫైలాన్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఎక్కడా లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట ఎపి షేక్స్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్టియార్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ సి భావన, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయసాధనకు కృషి చేద్దాం.

**కమిషనర్ ఎం.జయకృష్ణ.**




**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 2 నంది పత్రిక** మహాత్మ గాంధీ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి కమిషనర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అద్వితీయమైన నాయకత్వంతో అహింస, శాంతి తన ఆయుధాలుగా ముందుకు నడిచిన జాతిపిత గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నామని అన్నారు. సందేశాలు ఇవ్వడం కాదని వాటిని ఆచరించడం వల్లే ఆయనని మహాత్ముడిని చేసిందని తెలిపారు. గాంధీజీ చెప్పిన విధంగా పరిసరాలని అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని నాటి నుండే ఆయన పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశారని ఆ దిశగా మనందరం అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మున్సిపల్ ఇంజినీర్ గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్ , రవి, మేనేజర్ హసీమ్ , డి.ఈ లు, తదితరులు ఉన్నారు.

# గాంధీ జయంతి స్ఫూర్తితో పరిశుభ్రమైన, సుందరమైన తిరుపతిని నిర్మిద్దాం





### స్వర్ణాంధ్ర సాధనలో స్వచ్ఛాంధ్రకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: మున్సిపల్ కమిషనర్ జయకృష్ణ

**తిరుపతి, బ్యూరో చీఫ్ అక్టోబర్ 2 నంది పత్రిక:** మహాత్మా గాంధీ చూపిన సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ గత 16 సంవత్సరాలుగా అక్టోబర్ 2న వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛత, సుందరీకరణ, వాయు కాలుష్య నివారణలో స్థానిక సంస్థలను ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ లీగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తిరుపతి నగరం 2024, 2025 సంవత్సరాల్లో వరుసగా దేశవ్యాప్తంగా టాప్3లో నిలవడం విశేషమని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్రస్వచ్ఛతా హి సేవా అవార్డులు 2026లో భాగంగా తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి నగర పాలక సంస్థ కమీషనర్ జయకృష్ణ, టిటిడి బోర్డు సభ్యులు మన బాక లక్ష్మి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా తీర్చిదిద్దడం ద్వారానే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద శ్రమదానం, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని యంత్రాలు, వాహనాలు సమకూర్చినా, యంత్రాంగం ఎంత సమర్థవంతంగా పనిచేసినా ప్రజల భాగస్వామ్యం లేకుండా స్వచ్ఛత సాధ్యం కాదని అన్నారు. ప్రజలు, వ్యాపారులు, హోటళ్లు, మార్కెట్లు, కార్యాలయాలు వ్యర్థాలను సక్రమంగా సేకరించి వర్గీకరిం చడంలో సహకరించాలని సూచించారు. తిరుపతి నగరంలో ప్రతిరోజూ సుమారు 250 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, ప్రస్తుతం 70 నుంచి 80 టన్నుల వ్యర్థాలను మాత్రమే స్థానికంగా ప్రాసెస్ చేయగలుగుతున్నామని, మిగిలిన వ్యర్థాలను శ్రీరామపురం డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి ఇంటి నుంచే వ్యర్థాల వర్గీకరణ ప్రారంభం కావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేరు చేసేందుకు రోజుకు కనీసం 10 నిమిషాల సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్యర్థాలను పూర్తిస్థాయిలో రీసైక్లింగ్, ప్రాసెసింగ్ చేసి ఎటువంటి అవశేషాలు మిగలకుండా నిర్వహించినప్పుడే నగరాన్ని పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా తీర్చిదిద్దగలమని తెలిపారు. తిరుపతి జిల్లాలోని రామాపురంలో సుమారు రూ.300 కోట్లకు పైగా వ్యయంతో 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, 2027 డిసెంబర్ లేదా 2028 జనవరి నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. తిరుపతితో పాటు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వ్యర్థాల నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లను అందుబాటులోకి తీసుకువచ్చి, రాబోయే రెండేళ్లలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చెత్త కుప్పలు లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రజలు తమ ఇళ్లు, వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలందరూ నిద్రించే సమయంలోనే విధులకు హాజరై నగరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అసమానమైనవని జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్పొరేషన్, పంచాయతీల పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆరోగ్య పరిరక్షణకు తరచూ హెల్త్ చెకప్‌లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. విధుల సమయంలో పారిశుధ్య సిబ్బంది మాస్కులు, గ్లౌజులు, సేఫ్టీ కోట్లు తదితర రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. స్వచ్ఛత కోసం విశేష కృషి చేసిన కార్యాలయాలు, హోటళ్లు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు, పారిశుధ్య సిబ్బందిని స్వచ్ఛతా హి సేవా అవార్డులు2026తో సత్కరిస్తున్నామని, వారి సేవలు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. గాంధీ జయంతి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, వీధి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలని, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుందరమైన తిరుపతి నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలక కమీషనర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛ భారత్ మిషన్' స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్ర సాధన ద్వారానే స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఇంటి నుంచి ప్రతి వీధి వరకు, నగరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా మలచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సంపూర్ణ భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగరాన్ని నిర్మించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహాత్మా గాంధీ ఆశయాలు, జీవిత సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి 'వికసిత భారత్' సాధనలో భాగంగా స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి, పారిశుధ్య నిర్వహణలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, తిరుపతి నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల సిబ్బందికి స్వచ్ఛతా హి సేవా అవార్డులను జిల్లా కలెక్టర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎన్జీవోలు, విద్యార్థులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ముస్లింలు.



**నంది పత్రిక ఆత్మకూరు** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి మోమిన్ మునీర్ భాష ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ గారు చూపిన సత్యము, అహింస, స్వచ్ఛత మార్గాలు ఆయన ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, స్వచ్ఛతను పెంపోద్దిదాం. అని అన్నారు ఆయన ఆచరించిన సత్యం, అహింస సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికీ ఆదర్శనీయమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నూరహమ్మద్ (లాలు ) ఆత్మకూర్ వైసిపి మైనార్టీ నాయకులు మోమిన్ నజముద్దీన్, ఎం . ఇబ్రహీం, టైగర్ బాబు, ముర్తుజా, ముసలముడుగు రసూల్, మోమిన్ షరీఫ్, పటాన్ ఖాజావలి, యునుస్, మోమిన్ హుస్సేన్, సీనియర్ సిటిజెన్లు ఎన్ ఎస్ అసదుల్లా, మోమిన్ ఇస్సు, వి ఎస్ నూరహమ్మద్ మరియు యువకులు పాల్గొన్నారు.

## గనేకల్ గ్రామంలో టీడీపీ నాయకుడు చిన్న లక్ష్మయ్య మృతి పార్టీకి తీరని లోటు

### టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ




**కర్నూలు సిటీ నందిపత్రిక** గనేకల్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చిన్న లక్ష్మయ్య మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. చిన్న లక్ష్మయ్య మృతి విషయం తెలుసుకున్న కృష్ణమ్మ గనేకల్ గ్రామానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. చిన్న లక్ష్మయ్య కుటుంబానికి అండగా నిలుస్తూ మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా చిన్న లక్ష్మయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## సికె.దిన్నె-పియస్ స్వీస్ట్ కాలేజ్, కృష్ణాపురం నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన

**కడప. అక్టోబర్ 02 . నంది పత్రిక:** జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం సికె.దిన్నె-పియస్ స్వీస్ట్ కాలేజ్, కృష్ణాపురం నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ నేతృత్వంలోని బృంద సభ్యులచే 'ఓయువతా... మేలుకో" నాటిక, పాటలప్రదర్శన ద్వారా "మాధకద్రవ్యాల"పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు అలవాటుపడటం వలన విద్య, ఆరోగ్యం, కుటుంబజీవితం, వ్యక్తిగత భవిష్యత్తుతో పాటు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఈసందర్భంగా కడప ఫ్యాక్షన్ జోన్ యస్.ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై యువతలో చైతన్యం కల్పించడంతో పాటు, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈనాటి సమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకలాంటి వారని, మత్తుపదార్థాలకు ఆకర్షితులు కాకుండా, లక్ష్యసాధనపై దృష్టి సారించాలని సూచించారు. మత్తుపదార్థాలను వినియోగించడం, విక్రయించడం, రవాణా చేయడం లేదా వాటికి ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, అలాంటి నేరాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తుపదార్థాలు అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని సూచించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మీతల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యశిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈగల్ టీమ్ అయూబ్ ఖాన్, గురుశేఖర్ లు విద్యార్థులచే "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం" అని నినాదాలు చేయించారు. పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను అలరించింది. ఈకార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు కళాబృందం సభ్యులు సుశీల, మేషక్, ఉదయ్, శ్రీరామ్, మధు, కరుణాకర్ పాల్గొన్నారు.




# జాతీయ ఎన్నికల కమిషనర్ ను సస్పెండ్ చేయాలి.. సిపిఐ

**మంత్రాలయం. అక్టోబర్ 02 . (నంది పత్రిక ):** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా నేడు మంత్రాలయం నియోజవర్గ కేంద్రం రాఘవేంద్ర కూడలిలో సిపిఐ మంత్రాలయం మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ పాల్గొని భారతదేశంలో యావన్మంది ప్రజానీకానికి రాజ్యాంగం కల్పించిన ప్రధాన హక్కులలో వయోజన ఓటు హక్కు వజ్రా ఆయుధం లాంటిది. అంతటి విలువ కలిగిన ఓటు హక్కును దేశంలో సిర్ ప్రక్రియను నిర్వహించి దాదాపు 13 కోట్ల ఓటర్ల ను ఓటర్ల జాబితా నుండి తొలగించారని తక్షణమే సర్ ప్రక్రియ ను నిలిపివేసి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా మారి బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటర్లు ను తొలగించిన జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశం మొత్తంగా ప్రజలను మమేకం చేసుకొని జాతీయ ఎన్నికల కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం. రాజు, పట్టణ సహకార దర్శి డి. కేశవ్, రైతు సంఘం మండల కార్యదర్శి గాబ్రియల్, అధ్యక్షుడు మస్తాన్, రైతు సంఘం నాయకులు మహమ్మద్ హనీఫ్, హనుమంతు నాయక్, దేవవరం లు పాల్గొన్నారు.



# సీఈసి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి



## వామపక్షాల డిమాండ్

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 02 . (నంది పత్రిక ):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారం వచ్చేలాగున ఈసీ ని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడిన సిఇసి జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే తొలగించాలని నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీచౌక్ సెంటర్ వరకు సిపిఎం, సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో కోరుతూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాదు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చౌడప్ప వీరితోపాటు సిపిఎం జిల్లా నాయకులు నరసింహ నాయక్, రత్నమయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ,కే మహమ్మద్ గౌస్,పి వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యుగంధర్, జిల్లా కార్యదర్శి జి నాగరాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి,ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు డి శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి రాజు, గోస్పాడు సిపిఐ కార్యదర్శి జిలాని భాష, జిల్లా అధ్యక్షులు రజత్, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్రహాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎమ్మార్ నాయక్ శివ వీరితోపాటు మరికొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు చౌడప్ప లు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని,ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని,ఓటర్ల జాబితా నుండి అన్యాయంగా తొలగించిన వారందరికీ ఓటు హక్కును పునరుద్దరించాలని, ఈసీఐ నియామకంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని,ప్రజాతంత్ర పద్దతిలో స్వతంత్రంగా పనిచేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని ముఖ్యంగా ఇటీవల ఇండియన్ ఎక్స్ప్రెస్ లో వచ్చిన కథనం యావత్ భారతదేశాన్ని కుదిపేసిందని ముఖ్యంగా దేశవ్యాప్తంగా 13 కోట్ల 25 లక్షలకు పైగా ఓటర్లను తొలగించడం అంటే సామాన్య విషయం కాదని దీంట్లో బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ బిజెపికి వ్యతిరేకమైన ఓట్లను ముఖ్యంగా ముస్లిం, క్రిస్టియన్,అదేవిధంగా ఇతర ప్రతిపక్ష పార్టీల కు చెందిన




కార్యకర్తల ఓట్లను తొలగించడంలో ప్రధాన పాత్ర సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వివరించడం వలన జరిగిందని, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో బిజెపికి సహకరించి అధికారంలోకి వచ్చేందుకు అనేక కుట్రలను సిఇసి జ్ఞానేశ్ కుమార్ పడి ఏకపక్ష నిర్ణయాలతో బిజెపికి అధికారం రావడం కోసం కృషి చేయడం జరిగిందని వెంటనే సిఇసి జ్ఞానేశ్ కుమార్ ను తొలగించి ప్రజాస్వామ్య బద్ధంగా తొలగించిన ఓటర్లందరినీ యధావిధిగా కొనసాగించాలని ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈసీ లో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించి, కఠిన చర్యలు తీసుకునేంతవరకు దేశవ్యాప్త ఉద్యమానికి ప్రతిపక్ష వామపక్ష పార్టీలు శ్రీకారం చుట్టాయని అన్నారు. రాబోయే కాలంలో ఈ ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చునిందని బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## కూటమి ప్రభుత్వము అంగన్వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలి.



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి మెమోరాండం ఇచ్చి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మాకు అవకాశం ఇవ్వండి మా ప్రభుత్వము ఏర్పడిన వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వము ఏర్పడి దాదాపుగా రెండున్నర సంవత్సరంలు అయినప్పటికీ అంగన్వాడీలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వము ఇంతవరకు అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు నేడు నిత్యవసర వస్తువుల రేట్లు పెరిగి అంగన్వాడీలకు చాలి చాలని వేతనాలతో సతమతమవుతున్నారు కావున కూటమి ప్రభుత్వము వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అంగన్వాడీలు అర్హులుగా ప్రకటన చేయాలని ఆత్మకూరు పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు వేడుకున్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





### 'సేవా మేరా యోగ్‌దాన్'లో భాగంగా టిడ్కో గృహాల వద్ద విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం
### రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02(నంది పత్రిక):–** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడాన్ని బాధ్యతగా స్వీకరించాలని వారు పిలుపునిచ్చారు. 'సేవా మేరా యోగ్‌దాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎస్.ఆర్.బి.సి. కాలనీలోని టిడ్కో గృహాల ప్రాంగణంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా హాజరై స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ సమాజ సంక్షేమం, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే 'సేవా మేరా యోగ్‌దాన్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. టిడ్కో గృహ సముదాయాల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరిగి, కాలనీ వాసులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించి, అవి ఏపుగా పెరిగేలా స్థానికులు, అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జిల్లాలో పచ్చదనాన్ని విస్తరించేందుకు వివిధ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ సబ్ కలెక్టర్ ప్రియాంక, ఆర్డీఓ విశ్వనాథ్, తహశీల్దార్లు శ్రీనివాసులు, శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, టిడ్కో అధికారులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ జయంతి రోజున ప్యాపిలిలో సీపీఐ నిరసన

### సిఇసి జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి సిర్ ను పూర్తిగా రద్దు చేయాలి
### అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపును వెంటనే ఆపాలి!




**ప్యాపిలి. అక్టోబర్ 02 . (నంది పత్రిక ):** గాంధీ జయంతి సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతిత్వం, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం నినాదాలు చేస్తూ నిరసన తెలిపారులి.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మహేష్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరి స్తోందనే తమ ఆరోపణలను ప్రస్తావిస్తూ, ఎన్నికల సంఘం పూర్తిగా స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సిర్ ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపును వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగించకూడదని, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును కాపాడుకునే అవకాశం కల్పించాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, రాజకీయ కారణాలతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు భంగం కలిగించే ఏ చర్యనైనా వ్యతిరేకిస్తామని సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విలువలు, పౌర హక్కులు, ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మహేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, రామకృష్ణ, రవి, శీను, నాయుడు, పెద్దిరాజు, రాజేష్, అమాలి సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిల్టన్ గ్రామర్ హై స్కూల్‌లో ఘనంగా గాంధీశాస్త్రి జయంతి వేడుకలు.

### అహింసా మార్గం, సత్యనిష్ఠ, దేశభక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని పట్టణంలో మిల్టన్ గ్రామర్ హై స్కూల్ నందు జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి మరియు మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు గాంధీజీ, శాస్త్రిజీ జీవిత విశేషాలు, దేశానికి వారు చేసిన సేవలను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ హెచ్. రమేష్ బాబు గారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాలు ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబర జీవితం, క్రమశిక్షణ, దేశభక్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పాఠశాల సీఈఓ బి. వెంకటేశ్వర్ గారు మాట్లాడుతూ "జై జవాన్ జై కిసాన్" అనే నినాదం ద్వారా లాల్ బహదూర్ శాస్త్రి దేశ సైనికులు, రైతుల ప్రాధాన్యతను చాటి చెప్పారని తెలిపారు. విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పాఠశాల ప్రిన్సిపాల్ బి. నాగరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు గాంధీజీ ఆశయాలను, శాస్త్రిజీ దేశభక్తిని ఆదర్శంగా తీసుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సత్యం, శాంతి, క్రమశిక్షణ, దేశసేవ వంటి విలువలను జీవితంలో ఆచరించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. "సత్యం అహింస క్రమశిక్షణ దేశభక్తి" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఏఐకి నైతిక పాఠాలు.. స్వామీజీని సంప్రదించిన ఆంథ్రోపిక్!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో సరికొత్త ఆవిష్కరణలు చేస్తున్న ప్రముఖ అమెరికన్ టెక్ సంస్థ 'ఆంథ్రోపిక్' ఒక ఆసక్తికరమైన నిర్ణయం తీసుకుంది. తమ 'క్లాడ్' ఏఐ మోడల్‌కు నైతిక విలువలు, మానవతా దృక్పథంపై శిక్షణ ఇచ్చేందుకు ఒక ప్రముఖ హిందూ స్వామీజీ సహాయాన్ని కోరింది. న్యూయార్క్‌లోని వేదాంత సొసైటీ అధిపతిగా ఉన్న స్వామి సర్వప్రియానందను తమ శాన్‌ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయానికి ప్రత్యేకంగా ఆహ్వానించి, కీలక అంశాలపై చర్చించింది.

# మహాత్మగాంధీ లాల్ బహదూర్ శాస్త్రీ ఇద్దరు ప్రముఖుల జయంతులు

### బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలో జిల్లా పరిషత్ ప్రాంగణంలో బిజెపి నాలుగ వ మండల అధ్యక్షులు ప్రవీణ్ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ లాల్ బహదూర్ శాస్త్రీ కి నివాళులు అర్పించి అనంతరం ఎగ్జిమీషన్ గ్రౌండ్ దగ్గర ఉన్న బాలికల ఉర్దూ పాఠశాల నందు రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామక్రిష్ణ సూచనలతో భారత ప్రధాని నరేంద్రమోదీ భారత దేశం స్వచ్ఛందంగా ఉండాలంటే ప్రజలందరు స్వచ్ఛ భారత్ లో పాల్గొనేలా నిర్వహించాలి. ఒకరు జై జవాన్ జై కిసాన్ నినాద రూప కల్పన చేసి తారక మంత్రంగా భారత దేశాన్ని నడిపిన మార్గదర్శి ఆహార సమస్యను అధిగమించుటకు వైట్ రెవల్యూషన్ గ్రీన్ రెవల్యూషన్ ల పేరుతో ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించిన దార్శనికుడు భారతదేశ ప్రగతియే తన ధ్యేయంగా పనిచేసిన ఆదర్శప్రాయుడు లాల్ బహదూర్ శాస్త్రి 122 వ జయంతి సందర్భంగా అమహనీయుడిని ఆదర్శంగా తీసుకొని నివాళులు అర్పించారు. ఒకరు సత్యం అహింసల ద్వార విజయాన్ని సాధించవచ్చు అని ప్రపంచానికి చాటిచెప్పి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా భారతదేశ ప్రజలందరినీ ఒక్క తాటి పై నడిపించిన మహాత్మాగాంధీ 157 వ జయంతి సందర్భంగా ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుకుంటూ బిజెపి నాయకులు మాలతి జయశ్రీ రంగస్వామి వేల్పులగోపాల్ మధన్ మోహన్ ఆచారి వెంకటేశ్వర్లు ప్రసాద్ బెస్తఈరన్న మధుగౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇసుకపల్లిలో తీవ్ర విషాదం..

### భార్య మృతి చెందిన నెలలోపే భర్త కరెంట్ షాక్‌తో మృతి





**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండలంలో గల ఇసుకపల్లి గ్రామానికి చెందిన బొబ్బూరి శీలమ్మ (60) ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి చెందిన 30 రోజులు కూడా పూర్తికాకముందే భర్త బొబ్బూరి గోపాల్ (65) కరెంట్ షాక్‌కు గురై మృతి చెందారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడు గోపాల్‌కు ఒక కుమారుడు,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో ఇసుకపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

తెలంగాణలోని కీలక విద్యుత్ రంగ సంస్థల్లో వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశారు. టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాలను ఐపీఓ ద్వారా విక్రయించి నిధులు సమీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గుండ్రేవుల కోసం ఉద్యమం తీవ్రతరం

### కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. శ్రీహర్ష



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా ప్రజల జీవనాడి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష స్పష్టం చేశారు. శుక్రవారం కేపీఎస్ సభ్యులు నౌషాద్ ఆధ్వర్యంలో నరసింహారెడ్డి వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు సాధనే లక్ష్యంగా తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నామని, అందులో భాగంగానే ఇటీవల 3 లక్షల సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో కేపీఎస్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సంతకాలు సేకరిస్తున్నామని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ సంతకం చేసి గుండ్రేవుల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కేపీఎస్ సభ్యులు నౌషాద్, గిడ్డయ్య, హరినాథ్, సి.హెచ్. శ్రీనివాసులు, నాగరాజు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం

### టిడిపి నాయకుడు,సీనియర్ జర్నలిస్టు మహేష్ యాదవ్



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ప్రజా సమస్యల పరిష్కారమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశమని నెట్టేకల్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ యశోద, ఉపాధ్యాయుడు సూర్యుడు, టెక్నికల్ అసిస్టెంట్ హనుమేష్, 12వ యూనిట్ కన్వీనర్ మహేష్ యాదవ్ లు అన్నారు. శుక్రవారం ఉదయం పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ నిర్వహించారు. ముందుగా గాంధీ జయంతి,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని గ్రామస్తుల మధ్య గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని, ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కారం మార్గం చూపేదే ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామంలో మురుగునీరు, త్రాగునీరు, వీధి బల్బులు సరిగా ఉన్నాయా లేదా అని ప్రజలు అభిప్రాయాలు తెలిపేందుకే ఇలాంటి సభలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి సేవలను వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమన్న, లోకేష్, యువ నాయకులు వీరారెడ్డి, అంగన్వాడి వర్కర్స్ మరియు ఆశ వర్కర్లు వీరాంజనేయులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల వసతులు

### స్వచ్ఛతను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: కలెక్టర్ జి. రాజకుమారి




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02(నంది పత్రిక):-** నంద్యాల తహశీల్దార్ కార్యాలయ సముదాయానికి ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరుగుదొడ్ల వసతులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్ ను సదుపాయాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే తాసిల్దార్ కార్యాలయ సముదాయంలో తాగునీరు, మరుగుదొడ్ల వసతులు లేకపోవడాన్ని గుర్తించి, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మన ఆలోచనలు, మన జీవన విధానంలోనూ స్వచ్ఛతను పాటించినప్పుడే ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించి పాటించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని నిరంతరం పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. అందువల్ల మరుగుదొడ్లను 'పే అండ్ యూజ్' విధానంలో నిర్వహిస్తూ, కేర్‌టేకర్లు, సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో పరిశుభ్రత, నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు చెప్పారు. తహశీల్దార్ కార్యాలయ సముదాయానికి వచ్చే ప్రజలు ఈ సదుపాయాలను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో పాటు పనులను వేగంగా పూర్తి చేయడంలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసిన సంజీవ్ టీమ్‌ను అభినందించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

# శిరివెళ్ల నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి నీ కలిసిన టీడీపీ నేతలు

### నూతన సీఐ కు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు , లక్ష్మీ రెడ్డి , నాగ సురేష్

**శిరివెళ్ల : (నంది పత్రిక)** నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రవీణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యర్రగుంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్ , నీటి సంఘం అధ్యక్షుడు కమతం లక్ష్మీ రెడ్డి , యువ నేత ఎదుర్ల నాగ సురేష్ లు నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి కి పట్టు శాలువా కప్పి , పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శిరివెళ్ల సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని , శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. అనంతరం యర్రగుంట్ల గ్రామంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిపై నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తో నేతలు లక్ష్మీ రెడ్డి , నాగ సురేష్ లు చర్చించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల పర్యవేక్షణ మరింత పటిష్టంగా ఉండాలని వారు కోరారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు , శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను సీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు నాగ సురేష్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ , సమస్యలపై తక్షణ స్పందన అందించే విధంగా పోలీసు శాఖ సేవలు కొనసాగించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ



సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని , ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# గాంధీ జయంతి వేడుకల్లో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 2** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా డోన్ పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో మాజీ ఆర్థిక శాఖ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా గాంధీ జయంతిని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి హృదయపూర్వక వందనం సమర్పించారు. గాంధీజీ ఆశయాలు, సత్యం, అహింస, శాంతి, సామాజిక ఐక్యత వంటి విలువలను స్మరించుకున్నారు. విగ్రహం ఏర్పాటుకు తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించినప్పటికీ ఆ విషయాన్ని ఎక్కడా ప్రచారం చేసుకోకుండా సేవాభావంతో వ్యవహరించారని కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవా దృక్పథాన్ని నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. కార్యక్రమంలో డోన్ వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

### కల్లుబావి బోయ రాజు ను ఘనంగా సన్మానించిన ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి సంఘ నాయకులు



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** కల్లుబావి మున్సిపల్ హైస్కూల్లో విద్య కమిటీ వైస్ చైర్మన్ ను ఏకగ్రీవం చేసిన సందర్భంగా కల్లుబావి రాజును ఆంధ్ర ప్రదేశ్ బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలోబోయ వాల్మీకి బృందం ఘనంగా సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో క్రాంతి నగర్ మల్లికార్జున .శివశంకర్ నగర్ శేఖర్ .బోయగిరి శ్రీనివాసులు. అమరావతి నగర్ పరశురాంగారు. కల్లుబావి గోవిందు హుసేని కొత్తూరు గంగన్న విరిపాపురం శ్రీరాములు పాల్గొనీ వారు మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారుఎంతో మంచి స్థాయికి ఎదగాలని ఉన్నంత స్థాయికి సామాజిక వర్గం అయినటువంటి కల్లుబావిరాజు ప్రజా సేవలో కార్యక్రమంలో అన్ని రకాల ముందుండి సేవాభావం ఉన్నటువంటి వ్యక్తి అని అందుకోసమే ఆ దేవుణ్ణి ఆశీస్సులతో మంచి స్థాయికి ఎదగాలని వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు

## గాందీజీ ఆశయాలను కొనసాగిద్దాం

### - ఎంపీడీఓ మేరీ



**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రతి ఒక్కరం గాందీ ఆశయాలను కొనసాగించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శుక్రవారం గాంధీజయంతిని పురష్కరించుకొని ఎంపీడీఓ కార్యాలయంలో, కొత్తపల్లి సచివాలయంలో ఎంపీడీ మేరి, ఏపీఓ విమలమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్ శర్మ ముసలిమడుగు సచివాలయంలో, గ్రామాలలోని అన్ని సచివాలయాలో అధికారులు సిబ్బంది గాందీజీ చిత్రపటాకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వర్ణ్యం. దిశగా ప్రతి ఒక్కరం అడుగులు వేయాలన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.



# జలాదివాసం వీడుతున్న సంగమేశ్వరాలయం

### -మరో 10 అడుగుల నీటిమట్టం తగ్గితే పూర్తిగా బయటపడనున్న సంగమేశ్వరాలయం



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఆగష్టు నెలలో సప్తనదీ ప్రాంతంలోని కృష్ణా జలాలలో ప్రసిద్ధ ప్రాచీన పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరాలయం జలాదీవాసంలోకి వెల్లింది. అయితే వర్షాలు లేకపోవడంతో ఎగువనుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చిన వరద జలాలతో జలాశయం నిండింది. అయితే ఎల్నినో ప్రభావంతో శ్రీశైలం జలాశయంలోని నీటిమట్టం వివిధ ఎతిపోతల పథకాలలోని నీటివిడుదల వల్ల తగ్గుముఖం పడుతుంది. శుక్రవారం నాటికి జలాశయం నీటిమట్టం 885 అడుగుల నుంచి 851 అడుగులకు చేరుకుంది. దీంతో సప్తనదుల తీరంలో వెలసిన ప్రాచీన సంగమేశ్వరాలయం కృష్ణాజలాల నుంచి జలాదీవాసం వీడుతుంది. ఆలయ ముఖ మంటపం పైభాగం వరకు వరద నీరు తగ్గింది. మరో 10 అడుగుల మేర నీటిమట్టం తగ్గితే పూర్తిగా సంగమేశ్వరాలయం జలాదీవాసం వీడి భక్తులకు దర్శనార్థం వీలుగా ఉంటుంది.

## జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు యువత పాటించాలి.

### నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు.



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 2 ( నంది పత్రిక )** యువత జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు పాటిం చాలని ప్రముఖ ఆర్యవైశ్యులు, వ్యాపారవేత్త నెరవాటి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు నెరవాటి వినోద్ కుమార్,అరుణ కుమారి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం సాధించేందుకు గాంధీజీ అహింసను ప్రార్థన ఆయుధంగా మలుచుకొని సాగించిన పోరాటం ప్రపంచానికే ఆదర్శం అన్నారు. ఆయన ఆశయాలు ఆచరించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన త్యాగధనుల జీవితాలను,వారి సేవా భావాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం వైద్య సేవల్లో మహిళలకు సంబంధించిన వివిధ సేవలతో పాటు ఓపీ సేవలు ఉచితంగా చేశారు. మహాత్మా గాంధీ జయంతి కి ప్రతిఒక్కరు తమకు తోచిన విధంగా సేవలు చేయడానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు.



## అహింసా మార్గమే మహాత్మునికి నిజమైన నివాళి

### సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎస్ఐ మధుసూదన,పోలీస్ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



**సిరివెళ్ల (నంది పత్రిక)** మహాత్మా గాంధీ చూపిన సత్యం,అహింసా మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని సిరివెళ్ల ఎస్ఐ మధుసూదన పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎస్ఐ మధుసూదనతో పాటు పోలీస్ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన మాట్లాడుతూ..** దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీ అహింసను ప్రధాన ఆయుధంగా మలచుకుని సాగించిన పోరాటం యావత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సత్యం,అహింస,శాంతి, సహనం వంటి విలువలను గాంధీజీ తన జీవితంలో ఆచరించి సమాజానికి మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలను, వారి సేవాభావాన్ని నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశం కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ,వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా నేటి రాజకీయ నాయకులు కేవలం పదవులు,రాజకీయ ప్రయోజనాలకే పరిమితం కాకుండా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని ఎస్ఐ మధుసూదన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సి ఐ టీ యూ



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 2** అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం డోన్ పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి. మాణిక్యంశెట్టి, టి. శివరాం, జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య, మండల నాయకులు పి. రామాంజనేయులు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు సుమలత మాట్లాడుతూ.. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు హామీలతో కాలయాపన చేస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు 42 రోజులపాటు నిర్వహించిన పోరాటం సందర్భంగా పలు హామీలు ఇచ్చారని, అయితే వాటిలో ప్రధాన డిమాండ్లు ఇప్పటికీ నెరవేరలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మెనూ చార్జీలు పెంచాలని, పని భారం తగ్గించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అంగన్వాడీలు మరోసారి ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు విజయలక్ష్మి, సువర్ణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### - ఏపీయూడబ్ల్యూజే

### - ఎంపీ, ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత



**కర్నూలు సిటీ నందిపత్రిక** గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్త కోర్కెల దినం వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు, సంక్షేమంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలకు వినతిపత్రం అందచేయడం జరిగింది. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీన "వర్కింగ్ జర్నలిస్టుల కోర్కెలదినం" గా పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ 'యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ల పిలుపు ఇచ్చింది. ఈ సందర్భంగా ఈ వినతిపత్రాన్ని ప్రజాప్రతినిధులకు అందచేయడం జరిగింది. దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్న లిస్టులకు, మీడియా సంస్థలకు సంబంధించి చిరకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు, మీడియా సంస్థల రక్షణ కోసం ప్రత్యేక కేంద్ర చట్టం ఏర్పాటు చేయాలని వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని, వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని, మీడియా ఉద్యోగుల కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, వర్కింగ్ జర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ సక్రమంగా అమలు చేయాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అమల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని రాష్ట్రంలో వెంటనే పునః ప్రారంభించాలని, కూటమి ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన మేరకు జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పింఛను ఇవ్వాలని, గతంలో జర్న లిస్టులకు 50 శాతం రాయితీ తో రైల్వేలలో అమల్లో ఉన్న రాయితీ ప్రయాణం సదుపాయాన్ని వెంటనే పునరుద్దరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతిపత్రంను వారికి అందచేయడం జరిగింది. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ కొండప్ప, ఐజేయూ సభ్యులు వెంకటసుబ్బయ్య, కె నాగరాజు, జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులుగౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వెంకటక్రిష్ణారెడ్డి, మధుగౌడ్, జిల్లా నాయకులు అంజి, శివ, దస్తగిరి, కుమారస్వామి, శ్రీనాగ్రెడ్డి, మల్లిఖార్జున, సుదాకర్, ఉసేన్, కుమారస్వామి, మధు, బాబు పెద్దఎత్తున పాత్రికేయులు, పోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ.. శివకుమార్

### వైజాగ్ కు వెళ్లి పెన్షన్ అందజేత

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 2 నంది పత్రిక** అనారోగ్యం, మతిస్థిమితం సరిగా లేక విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన బత్తుల నరసింహుడు అనే పెన్షనర్ కు ఆళ్లగడ్డ మున్సిపాలిటీ స్వర్ణ వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ శివ కుమార్ ఆచారి 720 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైజాగ్ కు ట్రైన్ లో వెళ్లి మూడు నెలల పెన్షన్18 వేల రూ. పెన్షన్ను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. నిబంధనల ప్రకారం వరుసగా 3 నెలలు పెన్షన్ పొందక పోతే పెన్షన్ రద్దు చేస్తారు. దీనితో సెక్రటరీ శివకుమార్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వైజాగ్ కు వెళ్లి బాధితునికి పెన్షన్ అందజేశారు. సెక్రటరీ శివకుమార్ ను గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తారు.



# రొమ్ము క్యాన్సర్ పై అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యం: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**మహిళల రొమ్ముల స్వీయ పరీక్ష అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్**

**అక్టోబర్ 3 న మున్సిపల్ టౌన్ హాల్ నుంచి టేక్కే మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ**

**ఐఎంఏ ఉమెన్ డాక్టర్స్ వింగ్, నంద్యాల అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 02 ( నంది పత్రిక ) మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమిక దశలోనే రొమ్ము మార్పులను గుర్తించడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు .నంద్యాలలోని తన క్యాంప్ కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఉమెన్ డాక్టర్స్ వింగ్ మరియు నంద్యాల అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన "రొమ్ముల స్వీయ పరీక్ష" అవగాహన కరపత్రాన్ని డాక్టర్ల సమక్షంలో మంత్రి ఫరూక్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ "మీ ఆరోగ్యం... మీ చేతుల్లోనే" అనే నినాదంతో మహిళల్లో అవగాహన కల్పించేందుకు వైద్యులు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని అన్నారు . ప్రతి మహిళ నెలకు ఒకసారి క్రమం తప్పకుండా రొమ్ముల స్వీయ పరీక్ష చేసుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు . శరీరంలో వచ్చే మార్పులను, గడ్డలను సకాలంలో గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాథమిక దశలోనే చికిత్స సులభమవుతుందని తెలిపారు . ప్రజారోగ్యం కోసం వైద్య సంఘాలు చేపడుతున్న 'పింక్ వాకథాన్' వంటి కార్యక్రమాలు సమాజంలో ఎంతో చైతన్యాన్ని తెస్తాయని అన్నారు . డాక్టర్ల బృందం మాట్లాడుతూ అక్టోబర్ 3 ఉదయం 10 గంటలకు మున్సిపల్ టౌన్ హాల్ నుంచి టేక్కే మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వి. అనిల్ కుమార్, వి. హరిత, ఎస్. వసుధరణి , పి. సునీత పాల్గొన్నారు



# గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి





**జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ**

భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 2 నంది పత్రికజాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం భీమవరం జిల్లా కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో మరింత శాంతి, సామరస్యం నెలకొల్పేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. గ్లోరియా,జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణ కుమారి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సూరీ బాబు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి. మోహన్ రాజు, కలెక్టరేట్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు సీఎం సహాయనిధి అండ..





**చందర్లపాడు మండలంలో 59 మంది లబ్ధిదారులకు రూ.29.63 లక్షల ఆర్థిక సాయం..**

నందిగామ బ్యూరో చీఫ్ అక్టోబర్ 2 నంది పత్రిక: పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం కూటమి నేతలతో కలిసి చందర్లపాడు మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు రూ. 29,63,012 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేరుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మరింత మంది బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు,కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సత్యం, అహింసలే ఆయుధాలుగా చరిత్రపై చెరగని సంతకం చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీ.





**పూజ్యబాపూజీ కలలు సాకారం - కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. స్వచ్ఛతా కార్యక్రమాల్లో పౌరులు అందరూ ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి ...**

ఏలూరు బ్యూరో చీఫ్ అక్టోబరు 2: నంది పత్రిక నూజివీడు పట్టణంలోని శుక్రవారం రాష్ట్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి, చిన్న గాంధీ బొమ్మ సెంటరు, పెద్ద గాంధీ బొమ్మ సెంటరు, గాంధీనగరు ప్రాంతాల్లోని మహాత్మాగాంధీజీ విగ్రహాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అక్టోబరు 02 ఎంతో శుభదినం అని, మనమే కాకుండా దేశం వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా కూడా ఎంతోమంది పండుగలా జరుపుకుంటారన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రపంచ అహింస దినోత్సవంగా అక్టోబరు 02ను ప్రకటించింది అంటే, వారి ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. పరిశుభ్రత కార్యక్రమాన్ని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలకు ప్రత్యేక దృష్టి పెట్టారని, నామమాత్రంగా పాటించడం కాకుండా చిత్తశుద్ధితో పరిశుభ్రత కార్యక్రమాలను అమలు చెయ్యాలని పిలుపు నిచ్చారు.

గాంధీజీ యువతను, నాయకులను ఉత్తేజపరుస్తూ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా ఉండాలని, దానిని అన్ని ప్రాంతాల్లో అమలకు కృషిచెయ్యాలన్నారు. దేశంకోసం మహాత్మాగాంధీ చేసిన సేవలు, పరిశుభ్రతపై ఆనాడే చెప్పారన్నారు. ప్రజలు అందరూ పరిశుభ్రతను పాటించాలని అన్నారు. పరిశుభ్రత అనేది సమాజంలో ఒక వ్యవస్థగా అలవర్చుకోవాలని అన్నారు. అహింసా మార్గం ద్వారా ప్రపంచాన్ని ఎంత ప్రభావితం చేశారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. దేశవిదేశాల్లో కూడా గాంధీజీ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మనలోని ఆవేశాన్ని తగ్గించు కోవడానికి గాంధీజీ బాటలో నడవాల్సిన అవసరం చాలా ఉందని స్పష్టం చేశారు. గొప్ప నాయకులు దేశానికి ఎంతో సేవలు చేశారని మనమందరం ధన్యులం అని, స్వేచ్ఛావాయువులను పీల్చగలుగుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడీల వేతనాలు పెంచి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**- మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి**



కొత్తపల్లి - నంది పత్రిక : అంగన్వాడీలకు వేతనాలు పెంచి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని గాంధీ జయంతి సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తపల్లి మండల కేంద్రంలో వున్నా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి హరిత, సిఐటియు మండల కార్యదర్శి దినేష్ మాట్లాడుతూ ఐ.సి. డి. ఎస్ ఏర్పడి నేటికీ 52 సంవత్సరాలు అవుతున్నప్పటికీ అంగన్వాడీలు గౌరవ వేతనంతో పనిచేస్తున్నారని, వారిని ఇంతవరకు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయడం లేదు అని ఆరోపించారు , మరోపక్క ప్రభుత్వం యాప్ ల పని భారం పెంచడంతో ఆన్లైన్ వర్క్ లతో అంగన్వాడీ టీచర్లు సతమతమవుతున్నారు, ఆన్లైన్ పని భారం తగ్గించి కనీస వేతనం అమలు చేయాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మిగిలిపోయిన మినీ అంగన్వాడి వర్కర్లను మెయిన్ వర్కర్లుగా వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రంలో మెనూ చార్జీలు పెంచాలని, మెనూ క్వాంటిటీ ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాగమణి, లక్ష్మీదేవి, నానమ్మ, పార్వతి వసంత, సుగుణ, విజయమ్మ, సుభాషిని, అంకమ్మ, రమాదేవి, శారద పాల్గొన్నారు

# ఖాజా హుస్సేన్ కుటుంబానికి జనసేన అండగా ఉంటుంది

**జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్**



కర్నూలు సిటీ నందిపత్రిక సి. బెళగల్ ఇటీవల పని చేస్తూ ప్రమాదవశాత్తు మేడపై నుంచి కిందపడి మృతి చెందిన జనసేన కార్యకర్త షేక్ ఖాజా హుస్సేన్ కుటుంబాన్ని శుక్రవారం కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్యపడవద్దని, జనసేన పార్టీతో పాటు తాను అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఫరూక్, వెంకటరాముడు, సుభాకర్, యువరాజు, ప్రతాప్ రెడ్డి, గోపి, నాగేష్, మారెప్ప తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు హాజరై ఖాజా హుస్సేన్ కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

# సీఐటీయూ మండల కార్యదర్శి పై దాడి చేసినవారిపై చర్య తీసుకోవాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు**



కర్నూలు సిటీ నందిపత్రిక సీఐటీయూ పత్తికొండ మండల కార్యదర్శి రవికుమార్ పై న దాడిచేసినవారిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం . డి . అంజిబాబు డిమాండ్ చేశారు పత్తికొండ నడి సెంటర్ లో పోలీస్ స్టేషన్ దగ్గర లోనే దాడి జరగడం చూస్తే పత్తి కొండ లో ప్రజలకు రక్షణ ఏ లా ఉందొ అర్థం అవుతుంది అని అన్నారు దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ప్రజా సమస్యలకోసం నిరంతరం పనిచేస్తున్న రవికుమారపై దాడి జరగడం దూరదృష్టకరం అని అన్నారు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు.

# భరతభూమి తలరాతను మార్చిన మహోన్నతుడు మన మహాత్ముడు

**మాజీ ఎమ్మెల్సీ ఏఐసిసి సభ్యులు యం సుధాకర్ బాబు**

కర్నూలు సిటీ నందిపత్రిక భరతభూమి తలరాతను మార్చిన మహోన్నతుడు మన మహాత్మ గాంధి అని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలు జీవితం అనుభవించి మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన దేశనాయకులే మనకు ఆదర్శమని మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎంసుధాకర్ బాబు వారి సేవలను కొనియాడారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ 157వ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి 122 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తల సమావేశంలో వారు చేసిన సేవలను కొనియాడారు. సుధాకర్ బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ భరతభూమి తలరాతను మార్చిన విధాత అని ఎలాంటి పదవులు కోరని పావన మూర్తి భారత ప్రజల హృదయాలు ఏలిన చక్రవర్తి యావత్ భారతాన్ని ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించడంలో కీలకపాత్ర పోషించి దేశంపై చెరగని ముద్రవేశారని ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేసుకున్నారని సుధాకర్ బాబు ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. అలాగే మాజీ భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే, హోం శాఖ మంత్రిగా పని చేశారని అనంతరం నెహ్రూ సాన్నిహిత్యంతో ప్రధానమంత్రి కాగలిగారని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటములకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి మహాత్మాగాంధి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు, కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, బి సుబ్రహ్మణ్యం, సౌలురాజు, షేక్ మాలిక్,ప్యాట్రిక్ డేవిడ్,శ్రీరాములు, దేవదాసు,ఎల్లమ్మ, మద్దమ్మమొదలగు వారు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర అవార్డ్స్2026





**పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సేవకులను గౌరవించుకోవడం మన బాధ్యత**

**ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం**

**జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ**

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 2 నంది పత్రిక** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవార్డ్స్2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమవరం త్యాగరాజ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించ డంలో విశేష కృషి చేసిన 69 మందిని జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఘనంగా సన్మానించి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ స్వచ్ఛత, పరిశు భ్రత, పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి ప్రోత్స హించడమే స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రధాన ఉద్దేశమన్నారు. అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాకుండా ప్రజల్లో కూడా స్వచ్ఛతపై చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రతతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ తత్వం ఎంతో గొప్పదని, ఆయన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన సేవలు చిరస్మరణీ యమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. దశాబ్దాల క్రితమే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అహింసా మార్గంలో జీవించాలని గాంధీజీ సూచించార ని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో స్వచ్ఛత కార్యక్రమా లను మరింత విస్తృతంగా నిర్వహించి పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర అవార్డ్స్2026 కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తు న్నారని, వారి సేవలను గుర్తించి సత్కరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్లాస్టిక్ కవర్లలో చెత్తను వేసి బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. పర్యావరణంలో వస్తున్న మార్పులకు ప్లాస్టిక్ వినియోగం, కాలుష్యం కూడా కారణమవుతున్నాయని, అందువల్ల ప్రజలంతా చైతన్య వంతులై పర్యావర ణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని కోరారు.స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగ స్వామ్యంతోనే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించ గలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచ డంతో పాటు పారిశు ద్ధ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, వినియోగదారుల రక్షణ మండలి చైర్‌పర్సన్ పీతల సుజాత, భీమవరం ఏఎంసీ చైర్‌పర్సన్ కలిదిండి సుజాత, డీఆర్వో పి. గ్లోరియా, డీపీఓ దోసిరెడ్డి, భీమవరం కమిషనర్ రామ చంద్రారెడ్డి , అల్లూరి సీతారామరాజు సేవాసమితి చైర్మన్ కంతేటి వెంకట రాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, అవార్డు గ్రహీతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల అక్టోబర్ 02 (నంది పత్రిక ):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కడప జిల్లా పోరుమామిళ్ల ప్రాంతానికి పట్టణానికి చెందిన మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కలిశారు. విజయవాడ సమీపంలోని తాడేపల్లిలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజల్లో నెలకొన్న పరిస్థితులు, పార్టీకి సంబంధించిన పలు అంశాలపై వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పోతిరెడ్డి నాగార్జున రెడ్డి చర్చించినట్లు తెలిపారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పార్టీ పరిస్థితులు, రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.తాడేపల్లి కేంద్రంగా వైఎస్సార్‌సీపీ నేతలతో వరుస సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, తాజా రాజకీయ పరిణామాలపై నాయకులతో చర్చించడం వంటి అంశాలపై వైఎస్ జగన్ ఇటీవల వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.

## బీజేవైఎం కాశినాయన మండల అధ్యక్షుడిగా శంఖవరం ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక



**కాశినాయన, అక్టోబర్ 2 (నంది పత్రిక ):**శ్రీ అవధూత కాశినాయన మండల బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా) నూతన అధ్యక్షుడిగా వరికుంట్ల గ్రామానికి చెందిన శంఖవరం ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో నిర్వహించిన బీజేవైఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికను అధికారికంగా ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేవైఎం జోనల్ ఇంచార్జ్ సుబ్బరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు బిజెపి కాశినాయన మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నూతనంగా ఎన్నికైన శంఖవరం ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో యువ మోర్చా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రసాద్ నేతృత్వంలో నూతన కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక విజయవంతం కావడానికి మరియు ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నికకు బీజేపీ మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా సహకరించి, సమన్వయం చేశారు.తన ఎన్నికకు సహకరించిన పెద్దలు బిజీవేముల నారాయణ రెడ్డికి, బుసిరెడ్డి మనోహర్ రెడ్డికి, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు కార్యకర్తలకు నూతన అధ్యక్షుడు శంఖవరం ప్రసాద్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కాశినాయన మండలంలో బీజేవైఎం,బిజెపి పార్టీ బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎదురు భాస్కర్ రెడ్డి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు మునీంద్ర యాదవ్,పవన్, జిల్లా కార్యదర్శి గురయ్య మండల పరిధిలోని పలువురు బీజేపీ, బీజేవైఎం సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ ఎదుగుదలకు అడ్డుపడుతున్న వైసీపీకి 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిరోధక పార్టీ'గా నామకరణం చేసిన కర్నూలు జిల్లా టీడీపీ నేతలు



**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు.కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రం సింగ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కె.ఇ. జగదీష్, బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి. ప్రసాద్ తదితరులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్ల సుమారు 16,800 రాజకీయ పదవులను బీసీలు కోల్పోయారని పేర్కొన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వారి రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందనే ఉద్దేశంతో వైసీపీ నేతలు న్యాయస్థానాలను ఆశ్రయించి రిజర్వేషన్లకు అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. బీసీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా చూడాలనే రాజకీయ ధోరణితోనే వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. బీసీలకు రాజకీయ అవకాశాలు, సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా అడ్డుకునే విధంగా వ్యవహరిస్తున్న వైసీపీకి ఇకపై కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వేదికగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిరోధక పార్టీ గా నామకరణం చేస్తున్నామని తెలిపారు.బీసీల సామాజిక, రాజకీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 1987లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని నాయకులు తెలిపారు. అనంతరం 1995లో బీసీల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని పేర్కొన్నారు.అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ద్వారా బీసీలకు అన్యాయం చేసిందని వారు విమర్శించారు.బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం తీసుకొని సంబంధిత జీవోలను జారీ చేసిందని తెలిపారు. అయితే వైసీపీ నేతలు న్యాయస్థానాలను ఆశ్రయించి ఈ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు.బీసీలకు న్యాయం జరిగేలా న్యాయపరంగా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని, సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని వారు స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం ద్వారానే వారి సామాజిక, రాజకీయ సాధికారత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర టీడీపీ వికలాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి కె. ఎల్లప్ప, రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, షేక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడమే నా లక్ష్యం.

### ఏఐసీసీ సభ్యులు & కర్నూల్ జిల్లా ఇంచార్జ్ & నంద్యాల మాజి డీసీసీ అధ్యక్షులు & పాణ్యం నియోజకవర్గ కోఆర్డినేటర్ జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి లోకసభ ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ కి అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై యస్ షర్మిలారెడ్డి కి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు మనస్ఫూర్తిగా నా యొక్క కృత్షతలు తెలియజేస్తున్నాను.జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ ఏఐసీసీ సభ్యులు & కర్నూల్ జిల్లా ఇంచార్జ్. పాణ్యం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఈరోజు ఆ మహనీయుని గాంధీ జయంతి రోజున నాకు కాంగ్రెస్ పార్టీ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ గా ఎన్నుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ తెలియజేసారు.

**జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ మాట్లాడుతూ...** కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా 7 సంవత్సరాలు కొనసాగారని అలాగే ఒకసారి ఏమ్మెల్యే గా పోటీ చేశారని, రెండు సార్లుగా నంద్యాల ఎంపీ గా కూడ పోటీ చేశారని తెలిపారు. నంద్యాల పార్లమెంట్లో పార్టీ అభివృద్ధి కోసం ఏ విధంగా అయితే కష్టపడ్డానో లేదా కృషి చేసానో అదే విధంగా కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కూడ కృషి చేస్తానని అధిష్టానం నా మీద ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానని ఏఐసీసీ సభ్యులు కర్నూల్ జిల్లా ఇంచార్జ్ & నంద్యాల మాజి డీసీసీ అధ్యక్షులు & పాణ్యం నియోజకవర్గ కోఆర్డినేటర్ జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ నియమించిన అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటి లో ఆయా పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను,అభిమానులను ప్రతి ఒక్కరిని కలుపుకొనిపోయి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ తెలిపారు.రాబోయే మునిసిపాలిటీలు , ఎంపీటీసీ లు, జడ్పీటీసీ లు, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయానికి నా వంతు కృషి చేస్తానని జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ తెలియజేశారు.మరొక్కసారిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైస్ షర్మిలారెడ్డికి నా యొక్క ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## కుష్టి వ్యాధి నివారణ పై అవగాహన...



**చాగలమర్రి అక్టోబర్ 2 నంది పత్రిక** గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కస్తూరిబా గురుకుల విద్యాలయంలో విద్యార్థినులకు కుష్టి వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో నిర్వహించారు. కుష్టి వ్యాధి ని ప్రాథమికంగా గుర్తించేందుకు ఆరోగ్య కార్యకర్తలు లెప్రసీ అధికారులు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. శరీరంపై పొడలు ఉన్న, స్పెషల్ లేకుండా ఉన్నట్లయితే సంబంధిత కుష్టి వ్యాధి నివారణ అధికారులకు, ప్రాథమిక వైద్యులకు చూపించాలని తెలియజేశారు. భయపడాల్సిన అవసరం లేదని నివారణకు మందులు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ప్రాథమికంగా గుర్తిస్తే వ్యాధి దరికి రాదన్నారు. హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ సమత, ఎమ్మెల్యే హెచ్ పి, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ మనోహర్, కేజీబీవీ స్కూల్ ఎస్ ఓ స్వప్న కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాత్మ నీవైన మా సమస్యలు వినవయ్యా...

**చాగలమర్రి, అక్టోబర్ 2 నంది పత్రిక** మహాత్మ నీవైన మా సమస్యలు వినవయ్యా అంటూ అంగన్వాడి టీచర్ లు గాంధీ విగ్రహం వద్ద వినతి పత్రాన్ని వినూత్న రీతిలో అందచేశారు. శుక్రవారం గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డిమాడ్లు తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏ ఐ టి యూ సి )అనుబంధ సంస్థ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ చంద్రకళ మాట్లాడుతూ కనీస వేతనాలు, ఈ యస్ ఐ, పి యఫ్, గ్రాడ్యూటీ అమలు చేయాలని డిమాండు చేశారు.వితంతు, తది తర సంక్షేమ పథకాలను వర్తించే విదంగా చూడాలన్నారు. అంగన్వాడి లబ్ది దారులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా బడ్జెట్ ఇస్తూ మెనూ తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హసీనా, ఇందు మతి, కాకి సుజాత, రహమాత్,డిలీషద్ తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ నడిచిన శాంతియుత మార్గంలో నడుద్దాం...

### ఘనంగా గాంధీ జయంతి



**చాగలమర్రి, అక్టోబర్ 2 నంది పత్రిక** అహింసా వాదనతో, శాంతితో మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు సచివాలయాల్లో, స్వచ్ఛంద సేవా సంస్థలలో, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో , మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి కేంద్రాలలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 17వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ చంద్రకళ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలోని చిన్నారి మహమ్మద్ తయుబ్ ను గాంధీ వేషంలో వేషధారణ వేసి చేనేత రాట్నంతో వడకడం, మట్టి ముంతలో నీళ్లు త్రాగడం వంటి దృశ్యాలు పలువురిని ఆకర్షింప చేశాయి. సందర్భంగా సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ శాంతియుత సాధనతో స్వాతంత్రం సాధించిన మహాత్మ గాంధీతో పాటు పలువురు దేశ నాయకులను స్మరించడం జరిగింది. గాంధీ కలలుగన్న స్వరాజ్యం కోసం ఎందరో త్యాగధనులు అసువులు బాసారని గుర్తు చేశారు. పలు గ్రామాలలో అంగన్వాడి కేంద్రం లలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.

## తిమ్మాపురం అంగన్వాడి టీచర్ పుష్పాలతకు 'స్వచ్ఛాంధ్ర' అవార్డు ప్రదానం

**మహానంది అక్టోబర్ 02 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం-3 అంగన్‌వాడీ కేంద్రం టీచర్ అట్ల నాగ పుష్పలత ప్రతిష్టాత్మక 'స్వచ్ఛాంధ్ర' అవార్డును అందుకున్నారు. గాంధీ జయంతి (స్వచ్ఛ భారత్ దివస్) పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ఘనంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేశారు.రాష్ట్ర మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఐసీడీఎస్ పీడీ లీలావతిల చేతుల మీదుగా నాగ పుష్పలత మెమెంటో, ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత, పారిశుద్ధ్య రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 68 మందిని ఎంపిక చేయగా, 'స్వచ్ఛ అంగన్వాడి' విభాగంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు గాను ఈమెకు ఈ అవార్డు దక్కింది.పురస్కారాన్ని సాధించిన నాగ పుష్పలతను తోటి అంగన్‌వాడీ టీచర్లు,పలువురు అభినందించారు.



# గ్రామాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ





## వెలుగోడులో త్వరలో డ్రైనేజీ పనులు.. వర్మీ కంపోస్ట్ కేంద్రం పూర్తి చేస్తాం: కార్యదర్శి ఇర్ఫాన్

**వెలుగోడు, అక్టోబర్ 2 (నంది పత్రిక):**వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ తెలిపారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ స్వాతి ఆధ్వర్యంలో గ్రామసభతో పాటు గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఇర్ఫాన్ మాట్లాడుతూ.. గ్రామంలో స్వచ్ఛ రథం ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను చర్యలు తీసుకుంటున్నాము. రైతులకు సేంద్రియ ఔషధానికి సంబంధించిన వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రం త్వరలో పూర్తి కానుంది. అలాగే పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి అరుగుల వరకు ప్రత్యేక డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని. గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జైఈశ్వరమ్మ, విభిరామ్ జీ ఏపీవో నాగజ్యోతి, టీడీపీ నాయకులు ఖలీల్ ఖాన్, హిదాయత్, జనసేన నాయకులు షాలు భాష, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం

**గాంధీ, అంబేద్కర్ చిత్రపటాల వద్ద వినతిపత్రం**గాంధీ జయంతి సందర్భంగా 'స్వర్ణ గ్రామంస్వర్ణ వార్డు ఉద్యోగుల ఐక్యవేదికఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది వినూత్న రీతిలో నిరసన తెలిపారు. 'ఓ మహాత్మా.. మా మొర వినుమా' అనే నినాదంతో తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాల వద్ద ఉంచారు. సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వవలసి ఉంటుంది, ప్రొబేషన్ ఆలస్యమైన కాలానికి సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని, కనిష్ఠ మూలవేతనాన్ని రూ.30 వేల కంటే తక్కువ కాకుండా నిర్ణయించాలని నిర్ణయించడం. అలాగే ప్రమోషన్ ఛానల్ కల్పించాలని, జి.ఓ.ఎం.ఎస్. నెం.11ను రద్దు చేయాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎం. మణి గాంధీ ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే ఎం. మణి గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ని ఘనంగా సన్మానించి, మాజీ ఎమ్మెల్యే ఎం. మణి గాంధీ పుట్టినరోజు వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మాజీ ఎమ్మెల్యే ఎం. మణి గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "మాజీ ఎమ్మెల్యే ఎం. మణి గాంధీ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో ఆనందంగా జరుపుకోవాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై, మీ కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకుంటున్నాను" అని శుభాకాంక్షలు తెలిపారు.

## శిరివెళ్ల నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి నీ కలిసిన జనసేన నేతలు



**సిరివెళ్ల. (నంది పత్రిక)** జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా గారి అధ్వర్యంలో నూతన సీఐ కు శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట జనసేన నేతలు తేజోనాద్ (తేజ), జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ సభ్యులు పఠాన్ ఇబ్రహీం ఖాన్, ముల్లా అక్బర్ బాషా, ఖాదరబాదరా గ్రామ జనసేన పార్టీ నాయకులు బండి రామచంద్రుడు, వీరారెడ్డి పల్లె గ్రామం జనసేన పార్టీ నాయకులు తలారి పెద్ద బాలయ్య, మహబూబ్ బాషా, తలారి చిన్న బాలయ్య, తదితర జనసేన పార్టీ నాయకులు ఉన్నారు. **శిరివెళ్ల :** నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా ప్రవీణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా జనసేన నేతలు కలిశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి కి పట్టు శాలువా కప్పి , పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శిరివెళ్ల సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని , శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సిరివెళ్ల, వీరారెడ్డి పల్లె గ్రామంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిపై నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తో జనసేన నేతలు చర్చించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల పర్యవేక్షణ మరింత పటిష్టంగా ఉండాలని వారు కోరారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు , శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను సీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు తేజునాథ్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ , సమస్యలపై తక్షణ స్పందన అందించే విధంగా పోలీసు శాఖ సేవలు కొనసాగించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని , ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో విజయానికి కలిసికట్టుగా శ్రమిద్దాం.

### ఎపి రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.

**బేతంచెర్ల అక్టోబర్ 02 ( నంది పత్రిక ).** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మనందరమూ కలిసికట్టుగా శ్రమించి, వైస్సార్సీపీ విజయానికి కృషి చేద్దామని,ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం బేతంచెర్ల పట్టణంలోని వైస్సార్సీపీ కార్యాలయం నందు 3, 4, 9, 10,11,12వ వార్డుల ఇంచార్జుల ఆధ్వర్యంలో, వైస్సార్సీపీ కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ ముర్తుజావలి,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్,శ్రీ మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్లు బీరవోలు నాగేశ్వరరెడ్డి,బి.సీతా రామచంద్రుడు,బేతంచెర్ల సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ,జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు,కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నోట మారుతి నాయుడు మాట సేవలపై ప్రశంసల జల్లు



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని టిడిపి యువ నాయకులు కర్నూలు ఆదోని టిడిపి యువ నాయకులు, కర్నూలు జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ మారుతి నాయుడు సేవలపై ఆదోని డిఎస్పి వెంకటరమణ, ఆర్డీవో అరుణాదేవి ప్రశంసించారు. శుక్రవారం ఉదయం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు 41వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026 కార్యక్రమాన్ని డి.ఎస్.పి వెంకటరమణ ఆర్డీవో అరుణాదేవి , టిడిపి అబ్జర్వర్ కేశవరెడ్డి, ఎల్ ఎల్ సి చైర్మన్ బసాపురం రామస్వామి, చైర్మన్ మారుతి నాయుడు, టిడిపి యువ నాయకులు భూపాల్ చౌదరిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ,ఆర్డీవోలు మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు మన ఆదోనిలో ఎంతో గర్వకారణంగా ఉందని వారు పేర్కొన్నారు. మారుమూల గ్రామంలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నటువంటి టిడిపి యువ నాయకుడు మారుతి నాయుడు సేవలను వారు ప్రశంసించారు. ఆదోనిలో మారుతి నాయుడు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆదోని ప్రజలకు ఎంతో శుభ పరిణామం అని పేర్కొన్నారు. మారుతి నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఇలాగే భవిష్యత్తులో కూడా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా మారుతి నాయుడు సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కమిటీ సభ్యులు మరియు యువ నాయకులు వెంకటేష్ చౌదరి, లోకేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కర్నూలు సిటీ నంది పత్రిక** ఉలిందకొండ గ్రామంలో సంత మార్కెట్ నందు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు కల్లూరు మండలం ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉలిందకొండ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ, టీడీపీ గ్రామ అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి యుద్ధం శ్రీనివాసులు, టీడీపీ గ్రామ నాయకులు గ్రామ ప్రజలు వివిధ శాఖల అధికారులు అందరూ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ఉలిందకొండ గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అని ప్రజల నుంచి సూచనలు తీసుకున్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఉలిందకొండ గ్రామంలో చేసిన అభివృద్ధి గురించి ఎంపీడీఓ శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది సింగిల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ చెత్త సేకరణ కేంద్రం దగ్గర మొక్కలు నాటారు, గ్రామ నాయకులందరూ కలిసి పల్లె పండగ 3.0 లో కొత్తగా శాంక్షన్ అయి వచ్చిన సీసీ రోడ్ లకు బి సి కాలనీ లో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కల్లూరు మండల వీబీజీ రామ్ జి అధికారులు, అంగన్వాడి టీచర్లు వర్కర్లు, సచివాలయ సిబ్బంది , ఇవిఆర్ టీమ్, పొదుపు సంఘం మహిళలు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ కాలనీగా సత్రం వీధి..

### జిల్లా కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా అవార్డు

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 2 నంది పత్రిక**ఆళ్లగడ్డ పట్టణంలోని సిపి తిమ్మారెడ్డి వీధి (సత్రం వీధి)ని జిల్లా లోనే ఉత్తమ స్వచ్ఛ కాలనీ గా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు శుక్రవారం 2026 వ సంవత్సరానికి గాను స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా శుక్రవారం ఆళ్లగడ్డ పురపాలక సంఘానికి ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ని జిల్లా అధికారులు అభినందించారు



## మహాత్మా గాంధీ - లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు.



**బేతంచెర్ల అక్టోబర్ 02 ( నందిపత్రిక ).** జాతి పిత మహాత్మా గాంధీ స్వతంత్ర్య భారత దేశ 2 వ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జన్మ దినోత్సవమును పురస్కరించుకొని బేతంచెర్ల పట్టణంలోగల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ మాత ( అమ్మవారి శాల ) వాసవీ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి, కోశాధికారి రమణ, జగన్ మధు సురేంద్రల ఆధ్వర్యంలో ఇరువురు శాతంత్ర్య యోధులకు ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం స్వాతంత్ర పోరాట యోధుల గురించి శుక్రవారం మాట్లాడి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. భారత దేశ చరిత్రలో స్వర్ణ అక్షరాలతో వీరిరువరి చరిత్ర లిఖించ బడినదని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుండా గోపాల్, బచ్చు సుబ్రహ్మణ్యంలు కొనియాడారు. ఈ కార్యక్రమాలలో వాసవీ క్లబ్ పిఆర్ఓ.ఎ. సురేష్ శత్రుఎ,లక్ష్మీ నారాయణ,ఆదిరాజు,గుప్త, కిషోర్,ధనుంజయుడు, రాజేంద్ర కుమార్, అనుముల మాణిక్యం శెట్టి, ప్రశాంత్, విష్ణులు పాల్గొన్నారు. అలాగే మహాత్మా గాంధీ 157 వజయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి 122 వ జయంతిని పురస్కరించుకొని అమ్మవారి శాలలో వనితా క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు కె. గీత, కార్యదర్శి ఎన్ చంద్రా వతి కోశాధికారి జి.సులోచన మరియు వాసవీ & వనితా క్లబ్ పిఆర్ఓ కో ఆర్డినేటర్ ఎ. సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. అలాగేబేతంచెర్ల మండలం ఆర్ ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు ఉప కమిషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బందితో కలిసి గాంధీ మహాత్ముడు చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

## ఉద్యాన పంటల పై రైతులకు అవగాహన సదస్సు

### ఉద్యాన పంటల వలన రైతులకు అధిక లాభాలు::: సింగిల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్.



**నంది పత్రిక ఆత్మకూరు..**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాయలసీమ-హార్టికల్చర్ హబ్' 'ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ఈరోజు ఆత్మకూర్ పట్టణంలో "ఆత్మకూర్ హార్టికల్చర్ క్లస్టర్-సమగ్ర అభివృద్ధి ప్రణాళిక" అను రైతు అవగాహన సదస్సు హార్టికల్చర్ అధికారి చందన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ఉద్యాన పంటలకు అలవాటు పడితే సబ్సిడీలతో పాటు అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. మన భవిష్యత్తు నాయకులు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా మన రాయలసీమ రైతుల ఇబ్బందులను గ్రహించి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం గాంధీ జయంతి నాడు రాయలసీమ-హార్టికల్చర్ హబ్ ను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ చేతుల మీదుగా ప్రారంభించడము చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా అగ్రికల్చర్ ఏడి హేమలత మాట్లాడుతూ ఎల్లీ నో ప్రభావం వలన రబి పంటలు పండించే రైతులు క్రాప్ హాలిడే ప్రకటించాలని లేని పక్షంలో అవకాశం ఉన్నచోట నీటి సామర్థ్యం బట్టి పంటలు సాగు చేయాలన్నారు. మన భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టే నీరు చెట్టు కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. హార్టికల్చర్ అధికారి చందన మాట్లాడుతూ ఉద్యాన పంటల వలన రైతులకు వచ్చే సబ్సిడీ ల గురించి, పంట లాభాలు మరియు ఎగుమతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఏఓ అమీరున్నిసా ,రైతు సంఘం నాయకులు అష్రఫ్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబి, అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ సిబ్బంది అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న అహోబిలం ఫోటోగ్రాఫర్ ప్రసాద్




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 2, నంది పత్రిక** అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఫోటోగ్రాఫర్ ఉప్పాల ప్రసాద్ తీసిన ఫోటోకు ఎక్సలెన్స్ అవార్డు వచ్చింది. ఈ అవార్డును శుక్రవారం గుంటూరు లోని ఆచార్య నాగార్జున విశ్వావి ద్యాలయంలో అవ్వార్డుల ప్రధానో త్సవంలో ఆయన అందుకున్నారు. ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో "నా భారతదేశం 80 సంవత్సరాల ప్రజాస్వామ్యం అండ్ స్వేచ్ఛ" అనే ఇతివృత్తంతో జాతీయ ఫోటోగ్రఫీ పోటీలను ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు నిర్వహించారు. ఈ పోటీలలోని విజేతలకు మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా నాగుర్జున విశ్వావిద్యాలయం లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

**ముఖ్య అతిథి ప్రొఫెసర్ కె. గంగాధర రావు**

**వైస్-ఛాన్సలర్ (ఇన్చార్జ్), ఏఎన్యూ**విశిష్ట అతిథులు దొక్కా మాణిక్య వర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి మాజీ సభ్యులు. ఆర్. మల్లికార్జున రావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఏపీసీసీసీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఅధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. సురేష్ కుమార్, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ అండ్ లా, డైరెక్టర్, గాంధీయన్, స్టడీస్ గౌరవ అతిథులు ప్రొఫెసర్ ఆర్. శివ రామ ప్రసాద్, రెక్టార్ (ఇన్చార్జ్), ఏఎన్యూప్రొఫెసర్ జి. సింహాచలం రిజిస్ట్రార్, ఎ ఎన్ యు వారి చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల ప్రసాద్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఛైర్మెన్ తమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ఆర్ పిఎస్, జ్యూరీ మెంబర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కలెక్టరేట్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి , మరియు ఏపి విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, అహింసా మార్గం ద్వారా స్వాతంత్ర్య సాధన కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు.మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చాను. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## సిఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన టిడిపినాయకులు భార్గవరామ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 2, నంది పత్రిక** సీఎం సహాయక నిధి కింద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ శుక్రవారం పట్టణంలోని తమ కార్యాలయంలో బాధితులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని అనారోగ్య సమస్యలు ఉన్న వారికి రిలీఫ్ ఫండ్ సంజీవి అని కొంతలో కొంతైనా ఉపయోగపడుతుందని తెలిపారు.ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## చట్టాలపై అవగాహన ఎంతో అవసరం

### -నందికుంటలో కొత్తచట్టాలపై అవగాహన సదస్సు

### - డీఎస్పీ రామాంజి నాయక్





**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరూ కొత్తచట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్ సూచించారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని నందికుంట గ్రామంలో రాత్రి ఎస్ఐ జయశేఖర్ ఆధ్వర్యంలో కొత్తచట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దేశంలో పాత క్రిమినల్ చట్టాల స్థానంలో మూడు కొత్త చట్టాలు వచ్చాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మొదటిది భారతీయ న్యాయ సంహీత క్రింద నేరాటు వాటికి సంబందించిన శిక్షల విధానాన్ని, భారతీయ నాగరిక సురక్ష సంహిత క్రింద అరెస్టులు. విచారణలు, కోర్టు ప్రొసీజర్ వేగవంతం చేయడం, భారతీయ సాక్ష్య అధినియం క్రింద డిజిటల్, ఎలక్ట్రానిక్ సాక్ష్యాధారాలకు చట్టపరమైన స్పష్టతను ఇచ్చే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా జీరో ఎఫ్ఐఆర్ దేశంలో ఎక్కడి నుంచైనా సరే ఏ పోలీసు స్టేషన్లోనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చునన్నారు. ఆన్లైన్ పీర్యాదులు, డిజిటల్ పద్ధతిలో పిర్యాదులు చేయడం. ఎలక్ట్రానిక్ మాధ్యమం (ఎస్ఎంఎస్ ) ద్వారా సమన్లు ‘ పంపడం సులభం చేయడం వంటి చట్టాలను భారత ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాలను తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలియజేశారు.

## గుండ్రేవుల కోసం ఉద్యమం తీవ్రతరం

### కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. శ్రీహర్ష




**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా ప్రజల జీవనాడి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష స్పష్టం చేశారు. శుక్రవారం కేపీఎస్ సభ్యులు నౌషాద్ ఆధ్వర్యంలో నరసింహారెడ్డి వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు సాధనే లక్ష్యంగా తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నామని, అందులో భాగంగానే ఇటీవల 3 లక్షల సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో కేపీఎస్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సంతకాలు సేకరిస్తున్నామని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ సంతకం చేసి గుండ్రేవుల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కేపీఎస్ సభ్యులు నౌషాద్, గిడ్డయ్య, హరినాథ్, సి.హెచ్. శ్రీనివాసులు, నాగరాజు, సుంకన్న పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన బిజెపి శ్రేణులు.

**బేతంచెర్ల అక్టోబర్ 02 ( నందిపత్రిక ).** శుక్రవారం నాడు నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు బీజేకెఎం అధ్యక్షులు బిజ్జం. సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయం ప్రక్కన 267 బూత్ నందు, మన జాతి పిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమం లో భాగంగా గాంధీ జి సిద్ధాంతలు ఆదర్శంగా తీసుకోవాలని బేతంచెర్ల మండల బిజెపి టౌన్ అధ్యక్షులు మోహన్ రావు, గాంధీజిని స్ఫూర్తి గా తీసుకొని మనం చాలా నేర్చుకోవాలి అని, ఉప్పు సత్య గ్రహం, దేశ స్వతంత్ర కోసం ఆయన చెసిన కృషి మరువలేనిదని, ఆయన సేవలను కొనియాడారు.ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ ఉపేంద్ర,ఈ కార్యక్రమంలో జిల్లా బీజేకెఎం ఉపాధ్యక్షులు దూలం. శివ రామిరెడ్డి జిల్లా బీజేకెఎం సోషల్ మీడియా ఇంచార్జి బాలారాజు,బీజేకెఎం జిల్లా ఎక్స్ క్యూటివ్ మేంబెర్ మద్దిలేటి స్వామి బేతంచెర్ల పెద్దలు కడియాల.నాగార్జున బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలి.. సిపిఐ




**బనగానపల్లె అక్టోబర్ 2 నందిపత్రిక** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని సీపీఐ బనగానపల్లె మండల నాయకలు డిమాండ్ చేస్తూ సిపిఐ,పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు ముందు నల్ల కండువాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉండటం ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరమన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియకు సంబంధించి పలు అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై సమగ్రంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఓటర్ల జాబితాలో జరిగిన మార్పులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వామపక్ష పార్టీలు చేపడుతున్న ఉద్యమాలకు ప్రజాస్వామ్యవాదులు మద్దతు ఇవ్వాలని శివయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు సిపిఐ నాయకులు సుబ్బయ్య సుబ్రహ్మణ్యం కొత్తూరు సుబ్బరాజు గోవిందు మున్ని మహిళలు పాల్గొన్నారు

## జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు స్ఫూర్తిగా తీసుకుందాం



**కర్నూలు సిటీ నందిపత్రిక** జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో వారి చిత్రపటాలకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. గాంధీజీ అహింసా సిద్ధాంతాలు, లాల్ బహదూర్ శాస్త్రి దేశసేవ, నిరాడంబరతను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ పూల రామకృష్ణ, ఆర్ఐ నారాయణ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సఫాయి సేవలు అమోఘం

### పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న సపాయిల సేవలు వెలకట్ట లేనివి

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 2, నంది పత్రిక** సమాజంలో పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న మన సఫాయి మిత్రుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. ‘స్వచ్ఛతా హీ సేవా 2026‘ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ పురపాలక సంఘం ఆధ్వర్యంలో సఫాయి మిత్రుల భద్రత అలాగే సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనపాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ సఫాయి మిత్రుల భద్రతకు భరోసా కల్పిస్తూ, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలవడమే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పరిశుభ్రమైన ఆళ్లగడ్డ నిర్మాణంలో కీలకభూమిక పోషిస్తున్న ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికునికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరి ఇన్స్పెక్టర్ బాలస్వామి, పారిశుధ్య కార్మికులు పార్వతి, పుల్లమ్మ, శేఖర్, ప్రతాప్, సత్యం, రాజు, చిన్న ఓబులేసు, శ్రీరాముడు, సుబ్బలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.



## స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళి

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 02 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాషియా విద్యాలయం హాస్టల్ నందు మహాత్మా గాంధీజీ 157వ జయంతిని పురస్కరించుకుని మహాత్మ గాంధీజీ చిత్రపటానికి ఎన్ ఎస్ సి బి వి ఇన్చార్జి రాధా, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్బీఏవి ఇన్చార్జి రాధా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీజీ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింస సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు.దేశంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు గాంధీజీ బోధించిన విలువలను ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాసేవలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేయడం ద్వారా గాంధీజీ ఆశయాలకు నిజమైన గౌరవం ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో నాగలక్ష్మి, లక్ష్మీదేవి, సరోజ, పిల్లలు పాల్గొన్నారు.



## శ్రీ రాజ రాజేశ్వరి హై స్కూల్ లో దేశభక్తి ఉట్టిపడేలా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి



**నంది పత్రిక గడివేముల** గడివేములలోని శ్రీ రాజ రాజేశ్వరి హై స్కూల్ నందు అక్టోబర్ 2న మహాత్మా గాంధీ 157వ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వర రావు ఏవో ఎంబీఎన్ రాఘవేంద్ర రావు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు..కరస్పాండెంట్ ఎం. రామేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. తల్లి పుత్లీబాయి, తండ్రి కరంచంద్. భార్య కస్తూరిబా. ఆయన దక్షిణాఫ్రికాలో న్యాయవాదిగా ఉండి అక్కడే సత్యాగ్రహాన్ని ప్రయోగించారు. భారత్ కు వచ్చాక 1920 సహాయ నిరాకరణ, 1930 దండి ఉప్పు సత్యాగ్రహం (240 మైళ్ళు నడిచి ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించారు), 1942 క్విట్ ఇండియా ఉద్యమాలతో బ్రిటిష్ వారిని వణికించారు. ఆయన్ని సుభాష్ చంద్రబోస్ మొదటిసారి ‘జాతిపిత‘ అని పిలిచారు. 1948 జనవరి 30న నాథూరాం గాడ్సే చేతిలో అమరులయ్యారు. లాల్ బహదూర్ శాస్త్రి అసలు పేరు లాల్ బహదూర్ శ్రీవాస్తవ. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయి పేదరికంలో పెరిగారు. కులం వద్దని శ్రీవాస్తవ పేరు తీసేశారు. కాశీ విద్యాపీఠంలో ‘శాస్త్రి‘ బిరుదు పొందారు. గాంధీజీ పిలుపుతో 16 ఏళ్లకే స్వాతంత్ర్య ఉద్యమంలోకి వచ్చి 7 సార్లు జైలుకు వెళ్లారు. నెహ్రూ తర్వాత 1964 జూన్ 9న రెండో ప్రధాని అయ్యారు. రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు ఒక రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసిన గొప్ప నాయకుడు. 1965 యుద్ధంలో పాకిస్తాన్ ను ఓడించి “జై జవాన్, జై కిసాన్“ నినాదం ఇచ్చారు. తెల్ల విప్లవం, హరిత విప్లవానికి పునాది వేశారు. 1966 జనవరి 11న తాష్కెంట్ లో అనుమానాస్పదంగా మరణించారు. ఆయనకు మరణానంతరం భారతరత్న వచ్చింది.విద్యార్థులు గాంధీజీ జీవితం నుండి 5 పాఠాలు - సత్యం, ఆత్మనియంత్రణ, అన్యాయాన్ని ప్రశ్నించడం, సరళ జీవనం, మార్పును మనతోనే మొదలుపెట్టడం అనే అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి గురించి వ్యాసరచన పోటీలు స్పీచ్ లలో ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల కరస్పాండెంట్ ఎం. రామేశ్వరరావు గారి చేతులమీదుగా బహుమతి ప్రధానం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. రామేశ్వరరావు ఏ.వో. రాఘవేంద్రరావు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో గాంధీ జయంతి వేడుకలు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అత్యవసర విభాగం (క్యాజువాల్టీ) ఎదుట ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయ్ మరియు ఆసుపత్రి అధికారులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల భూ హక్కుల భద్రతకే పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**మహానంది అక్టోబర్ 02 (నంది పత్రిక):-** రైతుల భూ హక్కులకు భద్రత కల్పించేందుకే ప్రభుత్వం నూతన పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేసిందని తహాశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు.మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ముందుగా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ రైతుల భూముల పరిరక్షణకు ప్రభుత్వం పకడ్బందీగా బ్లాక్ చైన్ టెక్నాలజీని తీసుకొచ్చిందన్నారు.రైతుల భూ హక్కులకు పూర్తి భద్రత కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ప్రతి రైతు తమ భూములకు సంబంధించిన రికార్డులను సరిచూసుకోవాలని సూచించారు. పాసు పుస్తకాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి,మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,ఏవో నాగేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## డోన్ మాజీ ఎంఎల్ఏ ను కలిసిన ఎంబాయి స్కూల్ చైర్మన్.



**బేతంచెర్ల అక్టోబర్ 02 ( నందిపత్రిక ).** బేతంచర్ల మండలం ఎంబాయి ఉన్నత పాఠశాలకు నూతనంగా ఎంపికైన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసి) చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు,గ్రామ ప్రజలు శుక్రవారం డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మను మర్యాద పూర్వకంగా కలిశారు.

## మహానందిలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పూజలు



**మహానంది అక్టోబర్ 02 (నంది పత్రిక):–** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరాలయాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు సందర్శించారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం అధికారులు,అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్సీ శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించారు.దర్శనానంతరం అధికారులు శేషవస్త్రంతో సత్కరించగా,వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆయన వెంట పలువురు పీఆర్టియూ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బనగానపల్లె లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన బీసీ ఇందిరమ్మ



**బనగానపల్లె అక్టోబర్ 2నందిపత్రిక** బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానము లో శుక్రవారం మంత్రి సతీమణి బీసి ఐ ఇందిరారెడ్డి రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు క్రీడాలను స్పోర్టివ్ గా తీసుకోని స్నేహ వాతావరణం లో క్రిడను కొనసాగించాలని క్రీడాకారులకు సూచించారు. అదేవిదంగా మైదానాన్ని త్వరలోనే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, అలాగే నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను కూడా పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి హామీ ఇచ్చారు.క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, బనగానపల్లెలో క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించేలా కృషి చేస్తామని తెలిపారు.

## అవుకు, కొలిమిగుండ్ల లో మంత్రి పర్యటన

**బనగానపల్లె అక్టోబర్ 2నందిపత్రిక** శనివారం అవుకు, కొలిమిగుండ్ల మండల కేంద్రాల్లో రోడ్డు భవనల శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి పర్యటన ఉంటుందని మంత్రి కార్యాలయం శుక్రవారం తెలిపారు. పర్యటన వివరాలు ఉదయం 08:30 గంటలకు అవుకు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం 09:00 గంటలకు కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయము నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమము. 9:30 కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి కార్యాలయం తెలిపింది.

## గాంధీ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కర్నూలు సిటీ నంది పత్రిక** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని వీ హావ్ హ్యూమానిటీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కర్నూలు వన్ టౌన్ పరిధిలోని జమ్మిచెట్టు, లలితాపీఠం టెంపుల్ వెనుక ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు భోజనం అందించి, వారి ఆకలి తీర్చే చిన్న ప్రయత్నం చేశారు. సమాజంలో అవసరంలో ఉన్న వారికి మన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వీ హావ్ హ్యూమానిటీ హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు తెలిపారు. సేవ చేయడానికి పెద్ద అవకాశం అవసరం లేదనీ సహాయం చేయాలనే మంచి మనసు ఉంటే చాలు అన్నారు. మహాత్మా గాంధీజీ చూపిన సేవ, మానవత్వం, సాదాసీదా జీవన విలువలను స్ఫూర్తిగా తీసుకుని వీ హావ్ హ్యూమానిటీ హెల్పింగ్ హాండ్స్ తరపున ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వివరించారు. .ప్రెసిడెంట్ షైక్ ఖాజా, హరి, రవి, ఫాహద్, తేజ, దస్తగిరి, తదితురులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ అవార్డు అందుకున్న ఉపకమిషనర్ & ఈఓ.



**బేతంచెర్ల అక్టోబర్ 02 ( నందిపత్రిక ).** ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజ నేయులు కు శుక్రవారంనాడు ఆంధ్ర ప్రదేశ్ న్యాయ మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా చేతుల మీదుగా స్వచ్ఛ అవార్డును అందు కున్నారు. అవార్డు గ్రహిత రామాంజనేయులు కు,శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, ధర్మ కర్తల మండలి సభ్యులు, దేవస్థాన పురోహితులు,ఆలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసం పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన, పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, సర్జరీ విభాగాధిపతి డాక్టర్ హరిచరణ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా సర్జరీ ఓపీ 14వ నంబర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెలంతా ప్రతిరోజూ ఆసుపత్రికి వచ్చే మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, చికిత్సపై అవగాహన కల్పించనున్నారు. మహిళలతో పాటు వారి అటెండర్లకు కూడా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో 5వ యూనిట్ సర్జరీ వైద్యులు డాక్టర్ మాధవి శ్యామల, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ కార్తీక్ మరియు ఇతర వైద్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముందస్తుగా బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.



## రాష్ట్ర కార్యనిర్వాక శాశ్వత అధ్యక్షులుగా బాయికాటి ప్రహ్లాద్



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02(నంది పత్రిక):–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక శాశ్వత అధ్యక్షులు గా నంద్యాల పట్టణానికి చెందిన బాయికటి ప్లహలాద్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర నాయకులు మీడియా కు తెలిపారు. 1991 నుండి రాష్ట్ర వ్యాప్తంగా దళిత, గిరిజనుల కోసం అనేక పోరాటాలు చేస్తూ, ఎన్ ఎస్ యూ ఐ జిల్లాఅధ్యక్షులు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ముఖ్యం గా విద్యార్థి దశ నుండి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. కోట్ల విజయ భాస్కర రెడ్డి పాలనలో, అడుగుజాడల్లో పనిచేసి, అన్నివర్గలకు నిరంతరము అందుబాటులో ఉంటున్నారన్నారు. 2003 నుండి దళిత చైతన్యం, ఆత్మగౌరవం పత్రికల సంపాదకులుగా పనిచేస్తూ, నంద్యాల జిల్లా ఎస్సీ , ఎస్ టీ సఫయ్ కమిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ప్రస్తుతం పనిచేస్తున్నారన్నారు. అమరావతిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గంలో ఏక్రీవంగా 26 జిల్లా ప్రతినిధులు ఎన్నుకోన్నారని, అందులో బాయికాటి ప్లహలాద్ ఒకరని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కర్నూలు సిటీ నందిపత్రిక** జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో గాంధి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి జోన్ 5 కోఆర్డినేటర్ పెళ్ళకూరు శ్రీనివాస రెడ్డి ముఖ్యులుగా హాజరై పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మాహాత్మ గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు కీ,,శే,నందమూరి తారకతారామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సంధర్బంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, అహింసా మార్గం, సత్యాగ్రహ స్ఫూర్తిని వారు స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి యుతులు నంద్యాల నాగేంద్ర, కైప పద్మలతా రెడ్డి, గున్నా మార్క్, రాజశేఖర్ యాదవ్, దరూర్ జేంస్, పోతురాజు రవికుమార్, యస్.అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, పి.హనుమంతరావు చౌదరి,స్వామి రెడ్డి, బషీర్ అహ్మద్, నాగార్జున చౌదరి, బాల వెంకటేశ్వర రెడ్డి, మంచాలకట్ట భాస్కర్ రెడ్డి, మందా అఖిల్, రెడ్డిపోగు బజారన్న, డివి.చంద్ర, మొదలగువారితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02(నంది పత్రిక):–** పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లాలో స్వచ్ఛత, పారిశుద్ధ్యం, పరిశుభ్రత తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వివిధ కేటగిరీలకు చెందిన 68 మంది అవార్డు గ్రహీతలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యతగా భావించకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. రహదారులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను విచ్చలవిడిగా పడేయడం వల్ల పరిసరాల పరిశుభ్రత దెబ్బతినడంతో పాటు ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయడం, తడి–పొడి చెత్తను వేర్వేరుగా అందించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ ప్రజల సహకారం లేకుండా సంపూర్ణ స్వచ్ఛత సాధ్యం కాదన్నారు. చెత్త సేకరణ, తరలింపు, పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, ప్రజలు అధికంగా సందర్శించే ప్రాంతాల్లో పరిశుభ్రత, నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. మన సంప్రదాయాలు, ఆచారాలను పాటిస్తూనే పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పరిశుభ్రత విషయంలో ఇప్పటికే సాధించిన ప్రగతిని నిలబెట్టుకోవడంతో పాటు మరింత మెరుగైన ప్రమాణాలను సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం రంగాల్లో విశిష్ట సేవలు అందించి అవార్డులు అందుకున్న 68 మంది గ్రహీతలను అభినందిస్తూ.. వారి సేవలు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే పరిశుభ్రమైన నంద్యాల జిల్లాను నిర్మించగలమని వారు పేర్కొన్నారు.

**స్వచ్ఛత సామాజిక బాధ్యతగా మారాలి: జిల్లా కలెక్టర్ రాజకుమారి** స్వచ్ఛత అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక ఉద్యమంగా మారినప్పుడే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించగలమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర' లక్ష్యంతో, కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, ఆర్థికంగా పరిపుష్టిగా జీవించాలన్నదే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని, ఉత్తమ ఆచరణలను అమలు చేస్తున్న సంస్థలను, నూతన ఆలోచనలను ఆచరణలో పెడుతున్న వారిని ప్రోత్సహించేందుకు గాంధీజీ జయంతి రోజున స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**మాటల్లో కాకుండా చేతల్లో స్వచ్ఛతను చూపాలి** స్వచ్ఛత గురించి మాట్లాడటం సులభమే అయినప్పటికీ, దానిని నిత్య జీవితంలో ఆచరించడం ముఖ్యమని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన పరిసరాలు కావాలంటే మన ఆలోచనలు, అలవాట్లు, చర్యలు కూడా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం గ్రీన్ అంబాసిడర్లు, పారిశుధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. వారికి అవసరమైన గ్లౌజులు, బూట్లు, క్యాప్‌లు, ఏప్రాన్‌లు వంటి రక్షణ పరికరాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది కూడా సమాజం ఆలోచించాల్సిన బాధ్యత ఉందన్నారు. పారిశుధ్య కార్మికులను గౌరవంగా పలకరించడం ద్వారా వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**'మనది' అనే భావనతో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి** రోడ్లు, డ్రెయిన్లు, పాఠశాలలు, ఆసుపత్రులు తదితర ప్రభుత్వ ఆస్తులు ప్రజల పన్నుల సొమ్ముతో నిర్మించినవేనని కలెక్టర్ తెలిపారు. "ఇది ప్రభుత్వ ఆస్తి కాదు.. మన ఆస్తి" అనే భావన ప్రతి ఒక్కరిలో ఏర్పడినప్పుడే స్వచ్ఛత, సంరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడాన్ని ప్రశ్నించే సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. చెత్త పేరుకుపోవడం వల్ల ఈగలు, దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని, ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యవహరించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కార్యాలయాలు, ఇళ్లు, వాణిజ్య సంస్థల్లో వినియోగించిన టీ కప్పులు, ప్లేట్లు తదితర వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్లలోనే వేయాలని కోరారు.

**పర్యాటక ప్రాంతాలకు 'స్వచ్ఛ పథం' అవసరం** శ్రీశైలం, మహానంది, యాగంటి, అహోబిలం వంటి ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తుంటారని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో ఇరువైపులా చెత్త కుప్పలు లేకుండా పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రత్యేకంగా శ్రీశైలం, పాతాళగంగ వంటి పవిత్ర జలాశయాల్లో చెత్త వేయడం, సబ్బులు, షాంపూలు ఉపయోగించడం ద్వారా నీటిని కలుషితం చేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. నీటి వనరుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హెచ్చరికలు, సందేశాత్మక బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నదులు, చెరువులు, ఇతర జల వనరులను పరిశుభ్రంగా ఉంచడం భవిష్యత్ తరాలకు మనం అందించే అత్యంత విలువైన బాధ్యత అని పేర్కొన్నారు.



# జనసేన కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

### మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసేన అధికార ప్రతినిధి ఇరిగేలసూర్యనారాయణ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 2, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ ఇరిగేల బ్రదర్స్ కార్యాలయంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగేల సూర్య నారాయణ రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో శాంతి సహనం. అహింస మార్గంలో రక్తపాతం చెందకుండా స్వాతంత్రం రావాలని కలలుగన్న మహానుభావుడు గాంధీజీ అన్నారు. ఆయన ఆశయాలతో ముందుకు తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ మహబూబ్ హుస్సేన్. ఉయ్యాలవాడ మండలం ఇంచార్జ్ కె బాబు. డాలు రత్నమయ్య, ముళ్ళ షరీఫ్, నరసింహారెడ్డి, అంబటి వీరనారాయణరెడ్డి, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడిన గాంధీజీ

**స్వాతంత్ర్య సమరంలో ఆయన సేవలు, గ్రామ స్వరాజ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి**

**గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు**



**వెలుగోడు, అక్టోబరు 02 (నంది పత్రిక):** మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు . గాంధీజీ జయంతిని పురస్కరించుకొని వెలుగోడు పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి శుక్రవారం ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యుత్ శాఖ ఏఈ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, సత్యం, స్వదేశీ భావనలను ఆయుధాలుగా చేసుకుని భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమన్నారు.గాంధీజీ కేవలం రాజకీయ స్వాతంత్ర్యానికే పరిమితం కాకుండా గ్రామాల అభివృద్ధి, స్వయం సమృద్ధి, పరిశుభ్రత, సామాజిక సమానత్వం, ప్రజల భాగస్వామ్యంతో కూడిన గ్రామ పాలనకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందనే ఆయన ఆలోచనలను నేటి తరాలు అర్థం చేసుకుని ఆచరణలో పెట్టాలని సూచించారు.స్వరాజ్య సాధనలో ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం అవసరమని, గ్రామాల్లో పరిశుభ్రత, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, సామాజిక ఐక్యత వంటి గ్రామాల ప్రజల చైతన్యంతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను ఆదర్శంగా తీసుకుని సమాజం, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సంజీవరాయ ప్రసాద్, బలుసా రాము, మీసేవ నాగరాజు, ఎస్‌డీపీఐ నాయకులు ఆరిఫ్ హుసేన్, మైయిన్, ఇమ్రాన్, యంగ్ డెమోక్రటిక్ రాష్ట్ర సహాయ కన్వీనర్ ఇంతియాజ్, కౌశిక్ సోహెల్, జనసేన పార్టీ నాయకులు షాలు, వికలాంగుల హక్కుల సెక్రటరీ రౌఫ్, టి. రహంతుల్లా, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతికి గ్రామసభలే బాటలు



**మహానంది అక్టోబర్ 02 (నంది పత్రిక):–** గ్రామాల్లో పారదర్శక పాలనకు, ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి గ్రామసభలు అత్యంత కీలకమైన వేదికగా నిలుస్తున్నాయని తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తిమ్మాపురం స్వర్ణ సచివాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉల్లి మధు మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతోనే పల్లెల ప్రగతి సాధ్యమవుతుందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు ఈ సభలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.మరియు మండల కేంద్రమైన తిమ్మాపురం ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యానికి, గ్రామీణ వికాసానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కాగా, గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి, గ్రామాల అభివృద్ధికి సంబంధించి పలు కీలక తీర్మానాలు ఆమోదించారు.

## ఉత్తమఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**వెలుగోడు అక్టోబర్ 2 నంది పత్రిక:** నంద్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఎన్నికైన వారికి ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ అభినందన సభ వివేకానంద ఆడిటోరియం నంద్యాల యందు నిర్వహించారు. జనవరి నుంచి ఇప్పటివరకు రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులతో పాటు జిల్లా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు స్వీకరించి వారికి సన్మాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు హాజరయ్యారు. వెలుగోడు పట్టణవాసి పాములపాడు మండల ఎంఆర్సి లో ప్రత్యేక ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కే. శంషుద్దీన్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్ రెడ్డి, కరుణానిధి మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డిప్యూటీ డిఈఓలు శంకర్ ప్రసాద్, వెంకటరామిరెడ్డిలు పిఆర్టియు సభ్యులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓంకారంలో అటవీ అధికారుల పారిశుద్ధ కార్యక్రమం

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 2:** వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలో ఉన్నఓంకార పుణ్యక్షేత్రంలో అడవి అధికారులు పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉద్దేశంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఉద్దేశంతో అటవీశాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఓంకార పుణ్యక్షేతానికి వచ్చే భక్తులు ప్లాస్టిక్ ఎక్కడంటే అక్కడ పడేయకుండా పడవేయాలని పర్యావరణానికి ఇచ్చే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వహించాలని అన్నారు. ఈ సందర్భంగా వన్య ప్రాణులసంరక్షణతో పాటు అడవుల యొక్క ప్రాముఖ్య గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వన్యప్రాణుల రక్షణకు కృషి చేయాలని పేర్కొంటూ ప్రజలందరి చేత సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ , సెక్షన్ ఆఫీసర్ నాగరాజు, తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com